teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 358 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 22 మే 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## నేటి నుండే ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

మే 22 నుంచి 29 వరకు జరుగనున్న పరీక్షలు
హాజరుకానున్న 2,66,207 ఫస్టియర్, 1,47,390 సెకండియర్ విద్యార్థులు

తెలంగాణ బ్యూరో, మే 21 (తీన్మార్ న్యూస్): నేటి నుంచి తెలంగాణ ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి. మే 22 నుంచి 29, 2025 వరకు జరుగనుండగా ఉదయం 9:00-12:00 గంటల వరకు మొదటి సంవత్సరం, మధ్యాహ్నం 2:30-5:30 గంటల వరకు రెండవ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించను న్నారు. కాగా 2,66,207 మంది ఫస్టియర్ పరీక్షలు, 1,47,390 మంది

మిగతా 2 లో





02

## కుట్రలో భాగంగానే కేసీఆర్‌కు నోటీసులు

కాళేశ్వరం ప్రాజెక్టును విఫల ప్రయోగంగా చూపించేందు ప్లాన్
తీవ్ర ఆరోపణలు చేసిన కల్వకుంట్ల తారకరామారావు



# మావోయిస్టులపై అద్భుత విజయం


అగ్రనేత నంబాల కేశవరావు మృతి పై స్పందించిన మోడీ



02

భద్రతా బలగాలకు ప్రధాని అభినందనలు
ప్రజల శాంతియుత జీవనంకై మావోయిజాన్ని తొలగిస్తాం
ఈ మేరకు ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీ

ఛత్తీస్‌గఢ్ లోని నారాయణపూర్ లో బుధవారం జరిగిన ఎదురు కాల్పుల్లో 27 మంది మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మృతుల్లో మావోయిస్ట్ పార్టీ జనరల్ సెక్రెటరీ నంబాల కేశవరావు అలియాస్ బసవరాజ్ అలియాస్ గంగన్న ఉన్నట్టు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు.



## అకాల వర్షాలతో ఆగమవుతున్న అన్నదాతలు

పంట నీళ్ల పాలవుతుంటే పట్టించుకోరా
కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిముద్దవుతుంటే సర్కార్ ఏంచేస్తోంది
రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై హరీష్ రావు విమర్శలు





## నేడే ప్రారంభంకానున్న 103 అమృత్ స్టేషన్లు

ప్రారంభించనున్న ప్రధాని మోదీ

## విద్యాసంస్థల్లో ఎస్టీల ప్రత్యేక సంస్కృతిని కాపాడాలి

గిరిజన విద్యార్థులు తమ ప్రత్యేకతను కాపాడుకోవాలి
ప్రతిభ కనబరిచిన గిరిజన విద్యార్థులకు సన్మానం
అకడమిక్ సక్సెస్ మీట్ 2025లో మంత్రి సీతక్క






02

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తప్పిన ప్రమాదం

ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌కు వాతావరణం ఎఫెక్ట్
వాతావరణ అధికారుల సూచలతో అత్యవసర ల్యాండింగ్
మబ్బులు, వాన నేపథ్యంలో అప్రమత్తమైన పైలట్

## తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్

రాష్ట్ర తలసరి ఆదాయంపై స్పందించిన హరీష్ రావు

2025 నాటికి రూ.1.25 లక్షల నుంచి రూ.3.5 లక్షలకు రెట్టింపు
ఈ విజయం వెనుక కేసీఆర్ ప్రభుత్వం కృషి ఉంది
ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు






## వర్షాలు పడుతున్నందున అప్రమత్తంగా ఉండాలి

వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకోవాలి
అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు


హైదరాబాద్, మే 21 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నందున అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మరో మూడు రోజులు వర్షాలు పడే

మిగతా 2 లో

## రాష్ట్రంలో డ్రగ్ కంట్రోల్ అధికారుల ఆకస్మిక దాడులు

జిల్లాల్లో మెడికల్ షాపులు, ఆర్ఎంపి క్లినికులపై తనిఖీలు

స్టైరైడ్స్ తో పాటు 37రకాల ఇతర మెడిసిన్ సీజ్
లైసెన్స్ లేకుండా మెడిసిన్ అమ్మడం చట్టరీత్యా నేరం
కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన డీసీఏ




తెలంగాణ బ్యూరో, మే 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో డ్రగ్ కంట్రోల్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. రంగారెడ్డి, మహబూబాబాద్ జిల్లాల్లో మెడికల్ షాపులు, ఆర్ఎంపి క్లినికులపై తనిఖీలు చేపట్టారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగుడా రావిరాలలో శ్రీ బాలాజీ క్లినిక్ లో తనిఖీలు చేశారు. గుండ్లపల్లి నరసింహ క్లినిక్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. స్టైరైడ్స్‌తో

మిగతా 2 లో



## సుప్రీంకోర్టులో మాజీ ఎమ్మెల్యే నాగం జనార్ధన్ రెడ్డికి చుక్కెదురు

దాఖలు చేసిన పిటిషన్ ను కొట్టివేసిన కోర్ట్
హైకోర్టు ఆదేశాలలో జోక్యం చేసుకోలేమని స్పష్టం




## భవన నిర్మాణ రంగ సరికొత్త అభివృద్ధికి హెచ్ఎండీఏ ప్లాన్

దేశ విదేశాల్లోని నగరాల్లో అధ్యయనం
త్వరలో కన్సల్టెన్సీ నియామకం
ట్రిపుల్ ఆర్ దాకా మహా నగర విస్తరణకు మార్గదర్శనం
ఆసక్తిగల సంస్థల నుంచి రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ స్వీకరణ

హైదరాబాద్, మే 21 (తీన్మార్ న్యూస్): భవన నిర్మాణ రంగానికి సరికొత్త దిశా నిర్దేశం చేసేందుకు హైదరాబాద్ మహా నగరాభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) సన్నద్ధమవుతోంది. అంతర్జాతీయ ప్రమాణాలకనుగుణంగా నిర్మాణాలు చేపట్టేలా సమగ్ర బిల్డింగ్ బైలాస్ రూపకల్పనకు కసరత్తు చేపట్టింది. ఈ మేరకు పలు దేశ విదేశాలకు చెందిన మెట్రోపాలిటన్ నగరాల్లోని బిల్డింగ్ బైలాస్‌పై అధ్యయనం చేసి మహా నగర అవసరాలకు అనుగుణంగా

మిగతా 2 లో

# శిథిలావస్థలో జిల్లా పర్యాటక కార్యాలయం

- పై పెచ్చులు ఊడి.. ప్రమాదంలో అధికార సిబ్బంది
- సమాచారం దొరకక నిరాశకు గురైన కేయు విద్యార్థి రాజేష్
- పర్యాటక రంగ అభివృద్ధిలో ఇది భాగంకాదా..?
- సిబ్బంది కొరత.. సరైన భవనాలు లేకపోవడం అభివృద్ధికి లోపం
- పర్యాటక రంగ సమస్యల పరిష్కారానికి శాఖ మంత్రికి విజ్ఞప్తి






నల్గొండ జిల్లా, మే 21 (తీన్మార్ న్యూస్): నల్గొండ జిల్లా పర్యాటక కార్యాలయం నుండి సమాచారం నిమిత్తం ఓ విద్యార్థి సందర్శించగా అక్కడ పరుస్థితులు అవక్కయ్యేలా చేశాయి. వివరాలను పరిశీలిస్తే.. కాకతీయ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ టూరిజం మేనేజ్మెంట్ లో ద్వితీయ సంవత్సరం చదువుతున్న వంటెపాక రాజేష్ విద్యాభ్యాసంలో భాగంగా ప్రాజెక్టు వర్క్ కొరకై ఫీల్డ్ విజిట్ కోసం సొంత జిల్లా అయిన నల్గొండ జిల్లా పర్యాటక కార్యాలయానికి వెళ్ళినప్పుడు అక్కడి పరిస్థితులను గమనించిన సందర్భంలో విస్తుపోయినట్లు తెలిపారు. అక్కడ చెప్పుకోడానికి కార్యాలయం ఉన్నప్పటికీ అందులో సరైన వసతులు మరియు సిబ్బంది లేకపోవడం వలన రాజేష్ కి కావలసిన సమాచారం పొందలేక పోయానని, ఈ సమస్యను జిల్లా ప్రజలు కూడా ఎదుర్కొంటున్నారని అన్నారు. కాగా ఈ మధ్యకాలంలో తెలంగాణ ప్రభుత్వం పర్యాటక రంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో రాష్ట్రాన్ని ఉంచాలనే ఉద్దేశంతో అభివృద్ధి కార్యక్రమాలని చేపట్టిన విషయం తెలిసిందే.. ఐతే నల్గొండ జిల్లా పర్యటక కార్యాలయం సీలింగ్ పై కప్పు పెచ్చులు ఊడి ఉండడంతో ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురైన అనుభవం కలిగింది, వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తక మానదు, ఈ నేపథ్యంలో నల్గొండ జిల్లానే కాకుండా ఇతర జిల్లాలో కూడా పర్యాటక రంగ కార్యాలయాలలో సరైన సిబ్బంది లేక ప్రజలు ఎంతగానో ఇబ్బందికి గురవుతున్నట్లు అభిప్రాయం వ్యక్తం చేశారు కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి రాజేష్, కావున ప్రభుత్వం పర్యాటక రంగ కార్యాలయాలపై మొండి వైఖరి చూపించకుండా సరైన వసతులు మరియు సిబ్బంది నియామకాలు చేపట్టాలని మరియు నూతనంగా పర్యాటక రంగంలో ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రభుత్వ పర్యాటక రంగంలో సరైన ఉద్యోగ అవకాశాలను కల్పించాలని సంబంధిత విభాగ విద్యార్థులకు, ప్రజలకు, పర్యాటకులకు రాష్ట్ర పర్యాటక సమాచారాన్ని అందుబాటులో ఎల్లవేళల అందుబాటులో ఉంచాలని, కార్యాలయాలకు అనువైన భవనాలను నిర్మించాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రిని వంటెపాక రాజేష్ ఈ సందర్భంగా కోరారు.

## విద్యాసంస్థల్లో ఎస్టీల ప్రత్యేక సంస్కృతిని కాపాడాలి




హైదరాబాద్, మే 21 (తీన్మార్ న్యూస్): ఆదివాసీ గిరిజన విద్యార్థులు తమ ప్రత్యేకతను కాపాడుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. మన ప్రత్యేకతను కోల్పోతే మన అస్తిత్వం కనుమరుగవుతుంది అదే జరిగితే మన అభివృద్ధిని ఎవరూ పట్టించుకోరని చెప్పారు. ఆదివాసీ గిరిజనులు తమ అస్తిత్వాన్ని పరిరక్షించుకోవాలని విద్యాసంస్థల్లో ఎస్టీల ప్రత్యేక సంస్కృతిని కాపాడాలన్నారు. ఆదివాసీ గిరిజనులో సాంస్కృతిక మార్పు జరగ కూడదని గిరిజన విద్యాసంస్థల్లో బోధిస్తున్న ఇతర వర్గాల టీచర్లు తమ సంస్కృతి సాంప్రదాయాలను గిరిజన విద్యార్థుల మీద రుద్ద వద్దని చెప్పారు. చదువుతోపాటు ఆదివాసి గిరిజన సంప్రదాయాలు నేర్పించాలని సూచించారు. బుధవారం బంజారాహిల్స్ లోని కొమురం భీం ఆదివాసి భవన్ లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అకడమిక్ సక్సెస్ మీట్ 2025 కార్యక్రమానికి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టెన్త్, ఇంటర్, ఎంసెట్, జేఈ మెయిన్స్ లో ప్రతిభ కనబరిచిన గిరిజన విద్యా సంస్థల విద్యార్థులను సన్మానించారు. చదువులో సత్తా చాటిన గిరిజన విద్యార్థులకు, గిరిజన విద్యా సంస్థల సిబ్బందికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

**టీచర్లకు ఏడాదికి రెండు సార్లు శిక్షణ:**

విద్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని 8 ఏళ్ల తర్వాత డైట్ ఛార్జీలు, పదహారేళ్ల తర్వాత కాస్మొటిక్ ఛార్జీలు పెంచినట్లు చెప్పారు. ఎస్టీ విద్యార్థులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని అందుకే గిరిజన విద్యా సంస్థల్లో ఉత్తీర్ణత శాతం పెరుగుతోందన్నారు. వచ్చే ఏడాది మరింత మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. ఈ ఏడాది నుంచి ఏడాదికి 2 సార్లు టీచర్స్ కు శిక్షణ ఇవ్వనున్నామని పాఠశాలలు ప్రారంభమయ్యే సమయంలో ఒక దఫా దసరా సంక్రాంతి మధ్యలో రెండో దఫా ట్రైనింగ్ ఇస్తామని వెల్లడించారు.

## నేటి నుండే ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

మొదటి పేజీ తరువాయి

సెకండియర్ పరీక్షలకు హాజరు కానున్నారు. ఇక సప్లిమెంటరీ ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 3-6, ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ జూన్ 9-10, ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ జూన్ 11, ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ జూన్ 12న జరగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 926 కేంద్రాలలో ఈ పరీక్షలు జరుగుతాయని మాల్ప్రాక్టీస్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇంటర్ బోర్డు ప్రకటించింది.

## మావోయిస్టులపై అద్భుత విజయం



న్యూ ఢిల్లీ, మే 21 (తీన్మార్ న్యూస్): ఛత్తీస్‌గఢ్ లోని నారాయణపూర్ లో బుధవారం జరిగిన ఎదురు కాల్పుల్లో 27 మంది మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మృతుల్లో మావోయిస్ట్ పార్టీ జనరల్ సెక్రెటరీ నంబాల కేశవరావు అలియాస్ బసవరాజ్ అలియాస్ గంగన్న ఉన్నట్టు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందిస్తూ మావోయిస్టులపై ఈ అద్భుత విజయాన్ని సాధించిన భద్రతా బలగాలను అభినందిస్తున్నాను అన్నారు. దేశంలో ప్రజలకు శాంతియుత జీవనాన్ని అందించడం కోసం మావోయిస్టులను, మావోయిజాన్ని తొలగిస్తామని ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని తన ఎక్స్ ఖాతా వేదికగా ట్వీట్ చేశారు. కాగా కాసేపటి క్రితమే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ 2026 మార్చి 31వ తేదీ నాటికి దేశంలోనే మావోయిస్టులు లేకుండా చేస్తామని తెలిపారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ ద్వారా ఇప్పటివరకు 84 మంది మావోయిస్టులు లొంగిపోయారని, 50 మందికి పైగా అరెస్ట్ చేశామని చెప్పారు. మావోయిస్టు పార్టీ ఉద్యమానికి నంబాల కేశవరావు వెన్నెముకగా ఉన్నారని చెప్పారు.

## వర్షాలు పడుతున్నందున అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి



అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ సిటీలో వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిల్వ లేకుండా చూడాలని, ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు సమస్యలు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్తు విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్‌ను ఆదేశించారు.


## భవన నిర్మాణ రంగ సరికొత్త అభివృద్ధికి హెచ్ఎండీఏ ప్లాన్

మొదటి పేజీ తరువాయి

బైలాస్‌ను (నియమ, నిబంధనలు) రూపకల్పన చేసేందుకు ఒక కన్సల్టెన్సీని ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఆసక్తిగల సంస్థల నుంచి త్వరలో రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్‌ను స్వీకరించనున్నట్లు హెచ్ఎండీఏ అధికారులు తెలిపారు. మహా నగర పరిధిని ట్రిపుల్ ఆర్ వరకు విస్తరించిన నేపథ్యంలో భవిష్యత్ అవసరాల దృష్ట్యా సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను రూపొందించేందుకు హెచ్ఎండీఏ కార్యాచరణ చేపట్టిన సంగతి తెలిసిందే. రీజినల్ రింగ్‌రోడ్డు వరకు మౌలిక, ప్రజారవాణా సదుపాయాల విస్తరణ, పచ్చదనం పెంపు, నీటివనరుల సంరక్షణ తదితర అంశాలపై మాస్టర్‌ప్లాన్‌ను రూపొందిస్తున్నారు. ఈ క్రమంలోనే భవన నిర్మాణాలకు శాస్త్రీయమైన బైలాస్‌ను సైతం అందుబాటులోకి తెచ్చేందుకు హెచ్ఎండీఏ కసరత్తు చేపట్టింది. దీనివల్ల నిర్మాణ సంస్థలకు అనుమతులను అందజేయడంలో అనవసరమైన జాప్యాన్ని నివారించడమే కాకుండా అడ్డదిడ్డ నిర్మాణాలను అరికట్టేందుకు అవకాశం ఉంటుందని అధికారులు చెప్పారు. మరోవైపు ఎలాంటి నిబంధనల ఉల్లంఘనకు తావులేకుండా నిర్మాణాలు జరుగుతాయని పేర్కొన్నారు.

**ఆకాశ హర్మ్యాలకు అంతర్జాతీయ ప్రమాణాలు**

నగరంలో నిర్మాణ రంగం స్థిరంగా కొనసాగుతోంది. గత పదేళ్లుగా బహుళ అంతస్తుల భవనాలు పెరిగాయి. ప్రస్తుతం 57 నుంచి 65 అంతస్తుల హైరైజ్ భవనాలు నిర్మాణమవుతున్నాయి. అదేక్రమంలో విశాలమైన విల్లాలు, గేటెడ్ కమ్యూనిటీ సదుపాయాలు విస్తరిస్తున్నాయి. కానీ కచ్చితమైన నిబంధనలు పాటించడం లేదనే అభిప్రాయం బలంగా ఉంది. ఒక భవనానికి మరో భవనానికి ఒకేలా నిబంధనలు అమలు




కావడం లేదు. మరోవైపు డీవియేషన్స్ సైతం ఎక్కువగా నమోదవుతున్నాయి. హెచ్ఎండీఏ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి డీవియేషన్‌లను (ఉల్లంఘనలను) గుర్తించినపప్పటికీ వాటిని సవరించడంలో విఫలమవుతున్నారు. మరోవైపు ఈ ఉల్లంఘనల వల్ల అనుమతులను ఇవ్వడంలో కూడా జాప్యం నెలకొంటోంది. ఈ నేపథ్యంలో నిర్మాణ రంగం భవితవ్యాన్ని దృష్టిలో ఉంచుకొని బిల్డింగ్ బైలాస్ రూపకల్పనపై దృష్టి సారించారు.

**వివిధ నగరాలపై అధ్యయనం**

ప్రస్తుతం ఢిల్లీ, ముంబై వంటి నగరాల్లో బిల్డింగ్ బైలాస్ అమల్లో ఉన్నాయి. నివాస భవనాలకు, వ్యాపార, వాణిజ్య భవనాలకు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు వంటి భవనాలకు ప్రామాణికమైన నిబంధనలను పాటిస్తున్నారు. భవనాల నిర్మాణం, భద్రత, పర్యావరణ పరిరక్షణ,నగర అభివృద్ధి వంటి అంశాలను లక్ష్యాలుగా చేసుకొని ఈ నిబంధనలు రూపొందించారు.ఇందుకోసం ముంబయిలో ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ (ఎఫ్ఎస్ఐ), ఢిల్లీలో ఫ్లోర్ రేషియో ఏరియా (ఎఫ్ఏఆర్) వంటి ప్రామాణికమైన పద్ధతులను అమలు చేస్తున్నారు. నిర్మాణ వైశాల్యం, ప్లాట్ వైశాల్యం ఏ విధంగా ఉండాలనేది ఈ ప్రమాణాలపై ఆధారపడి ఉంటుంది. ఒక్కో ప్రాంతంలో ఎఫ్ఎస్ఐ ఒక్కో విధంగా ఉంటుంది. ఉదాహరణకు దక్షిణ ముంబైలో ఎఫ్ఎస్ఐ 1.33 శాతం ఉంటే, సబర్బన్ ప్రాంతాల్లో 2.7 శాతం, ఆసుపత్రులు, విద్యాసంస్థలకు 5.32 శాతం చొప్పున ఉంది. ఢిల్లీలోనూ ఆయా ప్రాంతాలకు అనుగుణంగా ఎఫ్ఏఆర్‌ను నిర్ణయించారు. ఇదే తరహాలో హైదరాబాద్‌లో నిర్దిష్టమైన ప్రమాణాలు రూపొందించాలని హెచ్ఎండీఏ భావిస్తోంది. భవనం చుట్టూ ఖాళీ స్థలం (సెట్‌బ్యాక్), భవనం ఎత్తు, ఓపెన్ స్పేస్ ఏరియా వంటివి కూడా కచ్చితమైన ప్రమాణాలతో రూపొందించాలి. అలాగే జపాన్, అమెరికా, యూరప్ దేశాల్లోని బిల్డింగ్ బైలాస్‌పైనా అధ్యయనం చేసి ఇప్పటి వరకు ఉన్న ప్రమాణాల కంటే మరింత మెరుగైన ప్రమాణాలను, నియమ నిబంధనలను రూపొందించేందుకు కసరత్తు జరుగుతుందని హెచ్ఎండీఏ అధికారులు తెలిపారు.

**తుది దశలో మాస్టర్‌ప్లాన్**

రాబోయే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ట్రిపుల్ ఆర్ వరకు హైదరాబాద్ మహానగర విస్తరణకు అనుగుణంగా హెచ్ఎండీఏ సమగ్ర మాస్టర్‌ప్లాన్ రూపకల్పన చేపట్టింది. ముసాయిదా ప్రణాళికలను త్వరలో ప్రకటించనున్నారు. మాస్టర్‌ప్లాన్ ప్రణాళికలు తుదిదశలో ఉన్నాయని, వచ్చే సెప్టెంబర్ నాటికి ముసాయిదా అందుబాటులోకి వస్తుందని అధికారులు భావిస్తున్నారు.

## అకాల వర్షాలతో ఆగమవుతున్న అన్నదాతలు

హైదరాబాద్, మే 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని పలు ప్రాంతాల్లో బుధవారం మధ్యాహ్నం అకాల వర్షం కురిసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అనేకచోట్ల రైతులకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం నీటితో తడిసిముద్దయ్యాయి. ఈ పరిస్థితిపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు స్పందించారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ మేరకు నెట్టింట్ ట్వీట్ పెట్టారు. అకాల వర్షాలకు అన్నదాత ఆగమైతుంటే, ఆరుగాలం శ్రమించి పండించిన పంట నీళ్ల పాలైతే, పట్టించుకోవాల్సిన ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు. కామారెడ్డి జిల్లా, బీబీపేట్ మండలం, యాడారం గ్రామ రైతుల పరిస్థితి మాత్రమే కాదు దాదాపు రాష్ట్రమంతా ఇదే దుస్థితి నెలకొంది. తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని, రైతుల బతుకులు కాపాడాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరుతున్నాం అని హరీష్ రావు ఎక్స్‌లో పేర్కొన్నారు.

## కుట్రలో భాగంగానే కేసీఆర్‌కు నోటీసులు

హైదరాబాద్, మే 21 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్టును విఫల ప్రయోగంగా చూపించేందుకు కాంగ్రెస్, బీజేపీలు కలిసి కుట్రలు చేస్తున్నాయని అందులో భాగంగానే మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు జారీ అయ్యానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పాలన చేతకాక ఇదంతా కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకమని మండిపడ్డారాయన. రేవంత్ సర్కార్‌కు కమీషన్లు తప్ప పాలన చేత కాదు. ప్రజాపాలన కాస్త పర్సంటేజీల పాలనగా మారింది. 20 నుంచి 30 శాతం కమీషన్లు, పర్సంటేజీలు ఇవ్వకపోతే ఈ ప్రభుత్వంలో ఏ పని జరగదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే బహిరంగంగా చెపుతున్నారు. తమ అవినీతి కమిషన్ల నుంచి దృష్టి మరల్చేందుకే కాళేశ్వరం కమిషన్ నోటీసుల డ్రామా. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే నాటకాలు ఆడుతోంది. అందులో భాగంగానే ఈ నోటీసులు. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం ఓ చిల్లర ప్రయత్నం. ఇలా ఎన్నో నోటీసులు ఇచ్చినా దుదీ పింఛల్లా ఎగిరి పోతాయి. కమిటీల పేరుతో, కమిషన్‌ల పేరుతో కాలయాపన చేస్తూ ఆరు గ్యారంటీల అమలును పక్కనపెడదామనుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలను చూస్తూ ఊరుకోబోం. ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు వచ్చాయి అని కేటీఆర్ అన్నారు.

## నేడే ప్రారంభంకానున్న 103 అమృత్ స్టేషన్లు

న్యూ ఢిల్లీ, మే 21 (తీన్మార్ న్యూస్): దేశవ్యాప్తంగా 103 అమృత్ స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు ప్రారంభించనున్నారు. రైల్వే మంత్రిత్వ శాఖ డిసెంబర్ 2022లో ప్రారంభించిన అమృత్ భారత్ స్టేషన్ పథకం 1,300 స్టేషన్లను మల్టీమోడల్ ఇంటిగ్రేషన్ మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న సౌకర్యాలతో ఆధునిక కేంద్రాలుగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. వివిధ స్టేషన్లలో ఈ పనులకు ఆగస్టు 2023 మరియు ఫిబ్రవరి 2024 మధ్య పునాది రాయి వేశారు. అమృత్ స్టేషన్లు సౌకర్యం, కనెక్టివిటీని పెంచుతాయని మరియు దేశ అద్భుతమైన సంస్కృతిని జరుపుకుంటాయని ప్రధానమంత్రి సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తప్పిన ప్రమాదం

తెలంగాణ బ్యూరో, మే 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌కు ప్రమాదం తప్పింది. ఉత్తమ్ హెలికాప్టర్ కోదాడలో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. వాతావరణ శాఖ అధికారుల సూచన మేరకు అత్యవసరంగా ల్యాండ్ అయినట్టు తెలిసింది. వివరాల ప్రకారం మంత్రి ఉత్తమ్ కుమార్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. హుజూర్‌నగర్ మండలం మేళ్లచెరువులో హెలికాప్టర్ ల్యాండ్ కావాల్సి ఉండగా వాతావరణశాఖ అధికారుల సూచన మేరకు అత్యవసరంగా ల్యాండ్ చేశారు. కమ్ముకున్న మబ్బులు, గాలివాన నేపథ్యంలో పైలట్ అప్రమత్తమయ్యారు. దీంతో, అత్యవసరంగా ల్యాండ్ చేశారు. అనంతరం, మంత్రి ఉత్తమ్ కుమార్ కోదాడ నుంచి హుజూర్ నగర్‌కు రోడ్డు మార్గంలో వెళ్లిపోయారు.

## సుప్రీంకోర్టులో మాజీ ఎమ్మెల్యే నాగం జనార్దన్ రెడ్డికి చుక్కెదురు

తెలంగాణ బ్యూరో, మే 21 (తీన్మార్ న్యూస్): పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో సీబీఐ దర్యాప్తు చేయాలని మాజీ ఎమ్మెల్యే నాగం జనార్దన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. హైకోర్టు ఆదేశాలలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. పాలమూరు - రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లో మేఘా కంపెనీ వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందని మాజీ ఎమ్మెల్యే నాగం జనార్ధన్ రెడ్డి స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై బుధవారం జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం విచారణ జరిగింది. నాగం తరఫున సీనియర్ అడ్వకేట్ ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపిస్తూ పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టులో పెద్ద ఫ్రాడ్ జరిగిందని ప్రభుత్వ ఖజానాకు రూ.2,426 కోట్ల నష్టం జరిగిందని వాదించారు. ప్రభుత్వం ఆమోదించిన ప్రకారం 65 శాతం పంపులు, మోటార్ల కోసం బీహెచ్ఈఎల్ కు చెల్లింపులు చేయాలి. 35 శాతం సివిల్ వర్క్స్ కు మేఘాకు చెల్లింపులు చేయాలి కానీ, అంతర్గత ఒప్పందం ప్రకారం బీహెచ్ఈఎల్ కు 65 శాతం నుంచి 20 శాతానికి తగ్గించారని మేఘాకు 80 శాతం చెల్లింపులు జరిగాయని కోర్టులో వాదనలు వినిపించారు. 65:35 నుంచి 20:80 కు ఎలా మారింది? ఇందులో భారీ ఎత్తున అవినీతి జరిగిందని వాదించారు. ఇక మేఘా సంస్థ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గీ తెలంగాణ హైకోర్టులో దీనికి సంబంధించిన 5 పిటిషన్లు కొట్టివేశారని ఇందులో ఎలాంటి ఫ్రాడ్ లేదని స్పష్టం చేసిందని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. సివిసి కూడా ఇందులో ఏమి లేదని తేల్చిందని ఎస్టిమేషన్ పెంచడాన్ని తప్పు పడుతున్నారని తెలిపారు. బీహెచ్ ఈ ఎల్ కూడా ఇందులో ఫిర్యాదు చేయలేదని ఏదో ఒక డాక్యుమెంట్ తెచ్చి కేసులు వేస్తున్నారన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం ఈ విషయంలో సీబీఐ విచారణకు విముఖత వ్యక్తం చేస్తూ పిటిషన్ ను కొట్టివేసింది.

## తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్

హైదరాబాద్, మే 21 (తీన్మార్ న్యూస్): తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలవడంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. తెలంగాణ రాష్ట్రం ఆర్థిక రంగంలో అసాధారణ విజయం సాధించింది. 2015లో తలసరి జీఎస్‌వీఏ (పర్ క్యాపిటా గ్రాస్ స్టేట్ వాల్యూ యాడెడ్)లో 9వ స్థానంలో ఉన్న తెలంగాణ, 2024 నాటికి దేశంలోనే అగ్రస్థానానికి చేరిందని ఐసీఆర్ఏ స్టేట్ ఎకనామిక్ ట్రెండ్స్ - మే 2025 నివేదిక వెల్లడించింది. తలసరి ఆదాయం రూ.1.25 లక్షల నుంచి రూ.3.5 లక్షలకు రెట్టింపు కాగా, 6.8% సీఏజీఆర్‌తో ఈ పురోగతి సాధ్యమైంది. ఈ విజయం వెనుక కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులు, వ్యవసాయ విధానాలు, బలమైన పారిశ్రామిక వృద్ధి ఉన్నాయి. ఇది సమర్థవంతమైన పాలన, ధీటైన ఆర్థిక వ్యూహాలతో తెలంగాణను దేశంలో అభివృద్ధి చిహ్నంగా నిలిపిన సాక్ష్యం అని అన్నారు. అయినప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని "దివాలా" రాష్ట్రంగా చిత్రీకరిస్తూ వస్తున్నారు. వాస్తవంగా దివాలా అయింది ఆర్థిక వ్యవస్థ కాదు, ఆయన ఆలోచనలే అని విమర్శించారు. ఈ నిరూపిత విజయాలను విస్మరించి, బీఆర్ఎస్ వేసిన బలమైన పునాదిని కొనసాగించకపోవడం అంటే ప్రజలను తప్పుదారి పట్టించడమే కాదు, తెలంగాణ ప్రగతిని అవమానించడమే. బీఆర్ఎస్ పాలన సాధించిన ఈ ఆర్థిక విజయం దేశానికి స్ఫూర్తిగా నిలుస్తుందని హరీష్ రావు పేర్కొన్నారు.

## రాష్ట్రంలో డ్రగ్ కంట్రోల్ అధికారుల ఆకస్మిక దాడులు

మొదటి పేజీ తరువాయి




పాటు 37రకాల ఇతర మెడిసిన్ సీజ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ గ్రామంలో మహమ్మద్ మసూద్ అనే వ్యక్తి ఆర్ఎంపి క్లినిక్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. 39 రకాల యాంటీ బయోటిక్స్, స్టెరైడ్స్ ఇతర మెడిసిన్ తో పాటు 17రకాల శాంపిల్స్ సీజ్ చేశారు అధికారులు. మసూద్ క్లినిక్ కి వస్తున్న రోగులకు ఫీషియన్ శాంపిల్స్ ఇస్తున్నట్లు గుర్తించారు. ఫీషియన్ శాంపిల్స్ మార్కెట్లో అమ్మవద్దని డీసీఏ సూచించింది. 50వేల రూపాయల మెడిసిన్ ని డ్రగ్ కంట్రోల్ అధికారులు సీజ్ చేశారు. డ్రగ్ లైసెన్స్ లేకుండా మెడిసిన్ అమ్మడం చట్టరీత్యా నేరమని కఠిన చర్యలు తప్పవని డీసీఏ హెచ్చరించింది.

# ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన ఏడిఏ దామోదర్

## నకిలీ విత్తనాలను విక్రయిస్తే చర్యలు తప్పవు





ఆత్మకూర్ మే 21 తీన్మార్ న్యూస్: వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలోని వివిధ విత్తనాల దుకాణాలను కొత్తకోట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఏడిఏ దామోదర్ ఆకస్మిక తనికి నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా మహేశ్వరి ట్రేడర్స్ నరహరి ట్రేడర్స్ జయలక్ష్మి ట్రేడర్స్ సంకల్పు రిటైల్ స్టోర్ లను సందర్శించి అక్కడి విత్తన నిలువలు మరియు లైసెన్స్ మరియు స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు విత్తనాల కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లులు జారీ చేయాలని దుకాణ యజమానులకు ఆదేశించారు. ఈ బిల్లులు జారీ వల్ల రైతులకు సరైన నాణ్యత కలిగిన విత్తనాలు అందుతాయని అలాగే లావాదేవీలు పారదర్శకత నెలకొంటుందని ఆయన పేర్కొన్నారు అంతేకాక విత్తనాల స్టాక్ స్థితిగతులను ధ్రువీకరించి అన్ని దుకాణాలలో నిబంధనలకు అనుగుణంగా స్టాక్ నిర్వహణ జరుగుతుందని నిర్ధారించారు. లైసెన్సులు చెల్లుబాటు కావడం స్టాక్ రిజిస్టర్లలో రికార్డులు సక్రమంగా నమోదు చేయబడటం కూడా ఇతనికిలో భాగంగా పరిశీలించారు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా మరియు వ్యవసాయ రంగంలో పారదర్శకత నాణ్యత నిర్వహణకు తమ శాఖ కట్టుబడి ఉందని ఏడియే దామోదర్ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో వసతులను మెరుగుపరచండి

## ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ డిమాండ్



ఆత్మకూర్ మే 21 తీన్మార్ న్యూస్: ఆత్మకూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కల్పించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఏఐవైఎఫ్ నాయకులు తో కలిసి ఆత్మకూరులో ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. పాఠశాలలో తలుపులు, కిటికీలు టాయిలెట్ లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ఈ ప్రభుత్వం విద్య పట్ల ఎంత శ్రద్ధగా ఉందో అర్థమవుతుందని అన్నారు. మండలంలోని పలు గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికి వసతులకు కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. జూన్ లో పాఠశాలలు ప్రారంభమవుతున్న దృష్ట్యా విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు అందజేయాలని, కిటికీలు తలుపులకు మరమ్మతులు చేయాలని, టాయిలెట్లు లేని పాఠశాలను గుర్తించి వెంటనే టాయిలెట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రవి మహమూద్ వసీమ్ చరణ్ సమీర్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

# సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ఫోన్ రికవరీ

## బాధితునికి సెల్ఫోన్ అందజేసిన ఎస్సై సురేష్



అమరచింత, మే 21 తీన్మార్ న్యూస్: - వనపర్తి జిల్లా అమరచింత పట్టణానికి చెందిన రామకృష్ణ గత నెల కిందట తన సెల్ ఫోను పోగొట్టుకున్నాడు వెంటనే అమరచింత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా అమరచింత పోలీస్ సిబ్బంది సీఈఐఆర్ పోర్టల్ లో అప్లికేషన్ ఇవ్వగా బుధవారం రోజు ఫోన్ ట్రాక్ చేసి అమరచింత సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ బాధితునికి సెల్ ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ ఎవరైనా బాధితులు తమ సెల్ ఫోను పోగొట్టుకున్న లేదా ఎవరైనా దొంగిలించిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్ లో అప్లికేషన్ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ట్రాక్టర్ డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన




అమరచింత మే 21 తీన్మార్ న్యూస్: - వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలోని ఆయా గ్రామాల ట్రాక్టర్ యూనియన్ కు మరియు ట్రాక్టర్ డ్రైవర్లకు అమరచింత పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్ పై స్థానిక పోలీస్ స్టేషన్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరచింత సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ మాట్లాడుతూ ట్రాక్టర్ డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ట్రాక్టర్ నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. వాహనాలు రిజిస్ట్రేషన్ లైసెన్స్ వంటి వివరాలను తమ దగ్గర ఉంచుకోవాలని ట్రాక్టర్లకు రిపోర్టర్ రేడియం స్టిక్కలను ఉపయోగించాలని సూచించారు మీ భద్రతే మా బాధ్యత అనే నినాదంతో డాక్టర్ డ్రైవర్లు డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో అమరచింత పోలీస్ శాఖ సిబ్బంది ట్రాక్టర్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో వరదల వల్ల నష్టం కలగకుండా చూడాలి

**ప్రణాళిక బద్ధంగా వరదల నుండి ప్రజలను రక్షించాలి**

**పునరావాస కేంద్రాలు సిద్ధం చేసుకోవాలి**

**అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలి**

**శిథిలావస్థ గృహాలను గుర్తించి పునరావాసాలకు తరలించాలి**

**గ్రామపంచాయతీ వాహనాలు సిద్ధం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, మే 21 (తీన్మార్ న్యూస్): అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో వర్షాలు, వరదల పై తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ సి. హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల సంపత్ రావు, డీఎస్పీ రవీందర్ లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.

జిల్లాలో ఎక్కువ వాగులు, గోదావరినది ఉందని ఎగువ కురిసిన వర్షాలకు ఉధృతం గా వరదలు సంభవిస్తాయని, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అధికారులను సూచించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండలాలలో గత మూడు సంవత్సరాలుగా వర్ష పాతం నమోదైన ప్రాంతాలను గుర్తించి నివేదికలు తప్పులు లేకుండా తయారు చేయాలని అన్నారు. వరదలు సంభవించినప్పుడు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టే విధంగా సిద్ధంగా ఉండాలాన్నారు.

గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీ లు అందుబాటులో ఉండాలని గ్రామ స్థాయిలో మొబైల్ టీమ్ ను ఏర్పాటు చేయాలని, గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీలు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాఖ్య సభ్యులు, రేషన్ డీలర్లను, యువతను సమన్వయ పరుస్తూ ప్రణాళిక బద్దంగా గ్రామాలలో వరద ఉధృతి కి కారణమయ్యే ప్రాంతాలు, గుర్తించాలని సూచించారు. గ్రామాలలో ఉన్న చెరువులు, కుంటల మత్తడీల వద్ద అడ్డంకులు లేకుండా చూడాలని వరదలు వస్తే నీరు వెళ్ళడానికి అడ్డుపడి చెరువులు తెగిపోయే అవకాశం ఉంటుందని అన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారులపైకి నీరు చేరిన మార్గాలలోను, పొంగుతున్న వాగులు దాటకుండా పటిష్ఠ నియంత్రణకు పోలీస్ సహాయంతో బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. రహదారిపై రవాణా నియంత్రణకు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో పునరావాస కేంద్రాలకు ఏర్పాట్లు చేయాలని, పునరావాస కేంద్రాలలో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని వరదలు సంభవించినప్పుడు ట్రాక్టర్లు, జేసిబిల సేవలను వినియోగించాలని అన్నారు. వరదల సమయంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని గర్భిణీ స్త్రీలు, అత్యవసర చికిత్స పొందుతున్న రోగులను గుర్తించి ముందస్తుగా ఆసుపత్రులకు తరలించాలన్నారు. గోదావరి పరివాహక గ్రామాలలో గోదావరి పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలని ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. హాస్టళ్లు, గురుకుల పాఠశాలల విద్యార్థులకు వర్షాకాలంలో మందులు, ఆహారం, మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల చికిత్సకు అవసరమయ్యే మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పంచాయితీ సెక్రటరీ లు గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లను, వంగిన విద్యుత్ పోల్స్, అలాగే పడిపోయే దశలో ఉన్న చెట్లు గుర్తించి తొలగించాలని అన్నారు. వరదల ముంపుకు గురైన ప్రాంతాలలో అత్యవసర వైద్య సేవలు అందించాలని, నిరంతరాయంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి బ్లీచింగ్ చేయాలని తెలిపారు. ఇరిగేషన్ అధికారులు చెరువు కట్టలను పరిశీలించి వరదల సమయంలో తెగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. వరదలు సమయంలో పశువుల కాపరులు, రైతులు చెరువులు కాలువలు దాటి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉండాలని అన్నారు. గ్రామ, మండల, జిల్లా అధికారులు అత్యవసర సేవలకు గాను కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి గ్రామ పంచాయతీలో ఫాగింగ్ మిషన్లు ఉండాలని ప్రతి రోజు గ్రామ పంచాయితీల్లో ఫాగింగ్ చేయించాలని అన్నారు. నీరు కలుషితం కాకుండా చూడాలని, మంచి నీటి పైపులను పరిశీలించి మరమ్మతులు చేయాలని సూచించారు. ప్రతి చెరువు దగ్గర సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని చెరువుల స్టోరేజ్ వివరాలను ఎప్పటికప్పుడు పై అధికారులకు తెలియపరచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. త్రాగునీరు కలుషితం కాకుండా పంచాయితీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్ శాఖలు సమన్వయంతో పని చేసి నీరు కలుషితం కాకుండా ఫ్లోరో స్కోప్ ద్వారా మంచి నీటి పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రమాద కర రోడ్ల వివరాల నివేదిక అందించాలని అక్కడ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పశు సంవర్ధక శాక ద్వారా వానాకాలంలో పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని వర్షాలు కురిసినప్పుడు పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షాలు కురిసే సమయానికి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించాలని, మత్స్య శాఖ ద్వారా జాలరులను, మత్స్యకారులను ప్రతి గ్రామాలలో అందుబాటులో ఉంచాలని అన్నారు. వరదలు సంభవించినప్పుడు వారితో సహాయ చర్యలు చేపట్టాలని, వారికి లైఫ్ జాకెట్లు, తెప్పలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్డు పక్కన ఉన్న వంగి ఉన్న చెట్లు కొమ్మలను తొలగించాలని, ప్రతి రోజు ఫాగింగ్ చేయించాలని దోమలు లేకుండా, నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. విద్యుత్తు శాఖ అధికారులు వర్షాలకు, గాలులు సంభవించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని శిథిలావస్థలో ఉన్న కరెంట్ పోల్సు, ట్రాన్స్ఫార్మలను గుర్తించాలని, చెట్ల కింద ఉన్న కరెంట్ వైర్లను గుర్తించాలని పంట పొలాలలో, రోడ్లపై కిందకి వేలాడే కరెంట్ వైర్లను గుర్తించి మరమ్మత్తులు చేయాలని, అతి పెద్ద వరదలు సంభవించి కరెంట్ పోతే తిరిగి తక్కువ సమయంలో విద్యుత్ సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మండల స్థాయిలో మండల ప్రత్యేక అధికారులు అన్నీ శాఖల అధికారులను సమన్వయ పరుస్తూ సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లో వరదల వల్ల నష్టం కలగకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఇరిగేషన్, నేషనల్ హై వే, ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్, విద్యుత్ అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రవేత్తగా ఎంపికైన డాక్టర్ శ్రీలేఖను సన్మానించిన రాచాల



దేవరకద్ర ప్రతినిధి,మే21(తీన్మార్ న్యూస్) : భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తగా ఎంపికైన డాక్టర్ కలాల్ శ్రీలేఖను బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఘనంగా సన్మానించారు.బుదవారం మహబూబ్ నగర్ పట్టణంలోని ఆమె నివాసానికి వెళ్ళి శాలువాతో సన్మానించి, పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాచాలమాట్లాడుతూ శ్రీ లేఖ చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిందని, కుటుంబ ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగా ఉన్నా పట్టుదలతో చదివి నేడు శాస్త్రవేత్తగా ఎంపిక కావడం ఉమ్మడి పాలమూరు జిల్లాకే గర్వకారణమని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీలో డిగ్రీ పూర్తి చేసుకుని,అదే యూనివర్సిటీలో పీజీలో గోల్డ్ మెడల్ సాధించిందని, ధార్వాడ్ యూనివర్సిటీలో ఫుడ్ సైన్స్ న్యూట్రీషియన్లో పి హెచ్ డి పూర్తిచేసి గోల్డ్ మెడల్ సాధించి చదువుపై ఉన్న మక్కువను చాటిందన్నారు. శ్రీ లేఖ ఎంతో మంది యువతకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. భవిష్యత్తులో ఆమె మరింత ఉన్నత శిఖరాలకు చేరుకుని జిల్లాతో పాటు రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు దేవర శివ, భరత్,నాగరాజు,విష్ణు గౌడ్, నరేందర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి కలలకు మద్దతుగా ప్రభుత్వం ముందుంటుంది : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి, మే 21 (తీన్మార్ న్యూస్) : ప్రతి పేదవాడి కల నెరవేర్చడం ఇందిరమ్మ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. బుధవారం వనపర్తి పట్టణంలోని కళ్యాణ సాయి గార్డెన్స్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండలం వెలటూరు గ్రామానికి చెందిన ఎన్. మంజుల (భర్త రాములు) కి కళ్యాణ లక్ష్మి చెక్కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కలగాలని ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గ్రామాభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం ప్రభుత్వం విస్తృతంగా పనిచేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో వెలటూరు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్. జగదీశ్వర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ కొత్త కాపు రామకృష్ణారెడ్డి, తిరుపతి రెడ్డి, గట్టు యాదవ్, టైలర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో జీలుగా విత్తనాలు



దేవరకద్ర ప్రతినిధి,మే21(తీన్మార్ న్యూస్) : రైతులకు కావాల్సిన జీలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మదనాపురం ఏవో గాయత్రి తెలిపారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలో అగ్రో రైతు సేవా కేంద్రంలో జీలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నయని ఆధార్ కార్డు జిరాక్స్,పట్టాదారు పాసుబుక్ తీసుకొని వచ్చి తీసుకువెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూసారం పెంచే సాంప్రదాయ ఎరువులైన జీలుగ,పచ్చిరొట్ట,పిల్లిపెసర ఉపయోగానికి సరైన సమయమని పేర్కొంటున్నారు. మండలానికి 100 క్వింటాళ్ల జీలుగా విత్తనాలు కేటాయించబడ్డాయని,ప్రతి బస్తా 30 కిలోలు ధర రూ.2138 ఒక్కో బస్తా విత్తనాలు 2.5 నుంచి 3 ఎకరాల భూమికి సరిపోతాయని తెలిపారు.

# ఆత్మకూరులో ఒక కోటి 80 లక్షలతో ఇండోర్ స్టేడియం

## తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి



ఆత్మకూర్ మే 21 తీన్మార్ న్యూస్: వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని స్థానిక జాతర మైదానం క్రీడా ప్రాంగణం అభివృద్ధిలో భాగంగా ఒక కోటి 80 లక్షలతో రూపాయలతో నూతన ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయబోతున్నామని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి తెలిపారు. క్రీడాకారులకు ప్రఖ్యాతిగాంచిన ఆత్మకూరు మండల క్రీడాకారులకు ఆయన అభినందనలు తెలిపారు. అనంతరం క్రీడాకారులు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డిని శాలువాతో సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి టిపిసిసి అధికార ప్రతినిధి కల్లుగీత కార్మిక విభాగ అధ్యక్షులు కేశవ నాగరాజ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్గొండ శ్రీనివాసులు, రాయచూరు పరమేష్, తులసిరాజ్ యాదవ్, రహమతుల, తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాలలో సింగరేణి రెస్క్యూ సిబ్బంది సేవలు ప్రశంసనీయం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మే 21 (తీన్మార్ న్యూస్): సరస్వతి పుష్కరాల సందర్భంగా జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరంలో ఈ నెల 15వ తేదీ నుండి 26వ తేదీ వరకు జరుగనున్న సరస్వతి పుష్కరాలలో పుష్కర ఘాట్ వద్ద భక్తుల భద్రత కోసం ప్రత్యేకంగా నియమించబడిన సింగరేణి రేస్క్యూ సిబ్బంది 35 మంది అత్యుత్తమంగా సేవలందిస్తున్నారు. పుష్కరాల ప్రారంభం నాటి నుండి ఇప్పటివరకు అస్వస్థతకు గురైన ఎందరో భక్తులను సురక్షితంగా 108 వాహనం వద్దకు తరలిస్తున్నారు. కొన్ని సందర్భాలలో

ఎవరైనా భక్తులు గోదావరి ప్రవాహంలో చిక్కుకున్న వారిని సైతం రక్షించడానికి కావలసిన రెస్క్యూ సామాగ్రితో సిద్ధంగా ఉన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సింగరేణి రెస్క్యూ సిబ్బంది టీం సభ్యుల సేవలను అభినందించరు. పుష్కరాల సందర్భంగా అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరవుతున్న నేపథ్యంలో, రెస్క్యూ సిబ్బంది 24 గంటలూ అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ నీటిలో చిక్కుకునే ప్రమాదాల నుంచి భక్తుల రక్షణతో పాటు ప్రాథమిక వైద్య సేవలు అందించడానికి కృషి చేసున్నారని కలెక్టర్ అభినందించారు.

**వర్షపు జల్లులలో స్టాళ్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మే 21 (తీన్మార్ న్యూస్): స్టాళ్లను పరిశీలించిన సందర్భంగా చిట్యాల మండలం జూకల్ గ్రామానికి చెందిన మధు యంత్రం ద్వారా మొక్కజొన్న కంకులు కాల్చే విధానం, ఉడికించే విధానాన్ని పరిశీలించి రుచి చూసిన అనంతరం బాగా ఉంది అంటూ ప్రశంసించారు. ఇలాంటివి మహిళా సంఘాల ద్వారా ప్రమోట్ చేయాలని డిఆర్డీఓ కు సూచించారు. వైద్య శాఖ ఏర్పాటు చేసిన అత్యవసర వైద్య కేంద్రాన్ని పరిశీలించి రోజుకు ఎంతమందికి వైద్య సేవలకు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సెర్ఫ్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి మహిళలు ఏర్పాటు చేసిన స్టాలు పరిశీలించి పర్యావరణానికి హాని చేయని, భూమిలో కలిసిపోయే కవర్లు పరిశీలించారు. ఇలాంటి కవర్లు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పనకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా హైదరాబాద్ ఇన్ స్టా బ్రూ ఏర్పాటు చేసిన స్టాల్ వద్ద ఇన్ స్టా కాఫీని రుచి చూశారు.

స్టాళ్లలో మంచినీటి సరఫరా ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ నరేష్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల తదితరులు పాల్గొన్నారు.





## నాయని శ్రీనివాస్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు



కాటారం, మే 21 (తీన్మార్ న్యూస్): కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు కాటారంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు హాజరుఅయ్యారు. వీరి సమక్షంలో నాయని శ్రీనివాస్ కేక్ కట్ చేసారు. మంత్రి శ్రీధర్ బాబు శ్రీనివాస్ కి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ తినిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమూనూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మహిళా మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరీ యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి



మహా ముత్తారం, మే 21 (తీన్మార్ న్యూస్): దేశానికి దిశ నిర్దేశం చూపిన మార్గదర్శకుడు భారత దేశ దివంగత ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మహాముత్తారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పక్కల సదవలి ఆధ్వర్యంలో, వారి చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షురాలు, ధరం సోత్ సుజాత, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశిరాజ్, మాజీ కోఆప్షన్ మెంబర్ నజీర్ ఖాన్,మండల పార్టీ సెక్రెటరీ మోత్కూరు రవి, మండల పార్టీ ఉపాధ్యక్షులు గద్దం రాజబాబు, రామోజీ, రాజు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు, లింగ మళ్ల, రాజయ్య, యమనపల్లి నిమ్మగూడెం, గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటయ్య దన్సింగ్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, నాయకులు చకినాల రాజయ్య, పగే రాజయ్య,గంధం లచ్చయ్య, భాస్కర్ నాయక్, మహా ముత్తారం గ్రామ యూత్ అధ్యక్షుడు, మాడెం ప్రసాద్ యువజన కాంగ్రెస్ నాయకులు, మారుపాక రాజేంద్రప్రసాద్, వావిళ్ళ రవీందర్, గుండాల మహేందర్, మంతెన వెంకటేష్, శ్రీపతి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అష్టకష్టాలను తొలిగించి దైవం హనుమంతుడు

**జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ గురుస్వామి**



చిన్నకోడూర్, మే 21 (తీన్మార్ న్యూస్): ఆంజనేయస్వామిని హిందూ ధర్మంలో రక్షకుడు, విజయ ప్రదాత, అడ్డంకులను తొలగించే దేవుడిగా భావిస్తారు అని గురుస్వామి జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. హనుమాన్ దీక్ష పురస్కరించుకుని మంగళవారం రాత్రి హనుమాన్ మలాధారణ స్వాములు చిన్నకోడూర్ మండల కేంద్రంలో ఆంజనేయస్వామి శోభయాత్ర తీసిన సందర్భంగా జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతు హనుమంతుడు ఆయన విధేయత, శౌర్యం, బలానికి ప్రతీకగా నిలుస్తారు అని. ఆంజనేయుడు తన భక్తులను మరియు శ్రీరాముని రక్షించేందుకు ప్రయత్నించాడు అని ఆయన భక్తులకు అపాయాలు రాకుండా రక్షిస్తాడు అని అన్నారు. ఆంజనేయుడు తనని నమ్మిన వారికీ సమస్త విజయాలను ప్రసాదిస్తాడని ప్రజలు నమ్ముతారు. ఆంజనేయుడు ప్రతి అడ్డంకిని తొలగించి, భక్తులకు సంతోషం, ప్రశాంతతను ప్రసాదిస్తాడు. ఆంజనేయుడిని ఆరాధించేవారు, ఆయన యొక్క విధేయత, శౌర్యం, బలం, మరియు రక్షణ కోసం ఆయనను కొలుస్తారు అని అన్నారు. హనుమాన్ శోభయాత్ర ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాముని ఉమేష్ చంద్ర, మాజీ ఎంపిటిసి పానుగంటి శారద రమేష్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చెరుకు పెద్దలు, హనుమాన్ స్వాములు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, దయ్యాల పవన్, రాగిరి సాయి కుమార్, జంగిటి సాయి కిరణ్, మిట్టపల్లి సాయి తేజ, రాగిరి శివ, కోరమేన ప్రసాద్, జంగిటి రాజు, చెరుకు హరీష్, పిల్లి విజయ్, ఎయ్య రమేష్, ఇట్టమేన రవికుమార్, పిల్లి కుమార్, రజినీకాంత్, దయ్యాల నాగరాజు, వినయ్ గౌడ్, కొరిమి అరుణ్ కుమార్, రవితేజ, గొట్టిపర్తి శ్రీనివాస్, ఇట్టమేన గోపి, విష్ణు, పెదివిరి రాకేష్ రెడ్డి, గుండు అభినవ్, పూసల అవినాష్, పెసరి కౌశిక్ తదితరులు ఉన్నారు.

## భక్తుల భద్రతకు సాంకేతిక పరిజ్ఞానం భూపాలపల్లి ఎస్పీ




కాళేశ్వరం, మే 21 (తీన్మార్ న్యూస్): సరస్వతి పుష్కరాలు నేపథ్యంలో కాళేశ్వరంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పుష్కరాలు జరిగే ప్రధాన ప్రాంతాల్లో పాటు కాళేశ్వరానికి వచ్చే వివిధ రహదారుల్లో దేవాలయం పుష్కర ఘాట్లు పార్కింగ్ ఏరియాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 220 సీసీ కెమెరాలు బిగించారు. భద్రత కోసం ఐదు డ్రోన్ కెమెరాలు వాడుతున్నారు. భక్తుల భద్రతకు సాంకేతిక పరిజ్ఞానం వాడుకుంటూ పటిష్ట భద్రతలు చర్యలు చేపట్టామని ఎస్పై కిరణ్ ఖరే పేర్కొన్నారు.

# సరస్వతి పుష్కరాల్లలో ఏడవ రోజు భక్తుల రద్దీ

కాళేశ్వరం, మే 21 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు ఏడవ రోజు భక్తులు రద్దీ సాగుతుంది సరస్వతీ పుష్కరాలకు లక్షలాదిమంది పుష్కర స్నానాలు ఆచరించి ముక్తేశ్వర స్వామిని దర్శించుకుంటున్నారు. దీంతో కాళేశ్వరం ఆధ్యాత్మిక భక్తి పరవశంతో పులకరిస్తుంది అలాగే ప్రతిరోజు సాయంత్రం కాశీ పండితులతో హారతి క్రమంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.





## అల్వాల గ్రామానికి చెందిన ఐదుగురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



పెద్దమందడి, మే 21 (తీన్మార్ న్యూస్) వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల గ్రామానికి చెందిన ఐదుగురు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమం స్థానిక కళ్యాణ సాయి గార్డెన్‌లో గ్రామ కాంగ్రెస్ నాయకుడు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే మెగా రెడ్డి చేతుల మీదుగా ఘనంగా నిర్వహించబడింది.

**లబ్ధిదారుల వివరాలు ఇలా ఉన్నాయి:**

రాజమోని తిరుపతమ్మ – రూ.10,000
టంకరి రాములు – రూ.16,000
ఘుజ్జలగిరి నీరజ – రూ.20,000
పి. గాయత్రి – రూ.12,000
సంధ్య రాణి – రూ.16,000ఈ కార్యక్రమం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు న్యాయం జరుగుతుందని, బాధితుల కష్టాలను తీర్చడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు తెలిపారు.

## పాలెం వాగు ప్రాజెక్టు కాలువ పనులను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



ములుగు జిల్లా, మే 21 (తీన్మార్ న్యూస్): బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వెంకటాపూర్ మండలంలోని పాలెం వాగు ప్రాజెక్టు ప్రధాన కలువ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన గడువులోపు పనులను పూర్తి చేసి నివేదిక సమర్పించాలని, నిర్మాణం పనుల్లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూచించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ ఈ సాయి ప్రసాద్, కాంట్రాక్టర్లు, ఆయా సంబంధిత అధికారులు ఉన్నారు.

## జీపీఓ పరీక్షలకు హాజరు కానున్న అభ్యర్థులు నియమాలు పాటించాలి

**అదనపు రెవెన్యూ కలెక్టర్ మహేందర్ జి.**



ములుగు జిల్లా, మే 21 (తీన్మార్ న్యూస్): గతంలో పనిచేసిన వీఆర్వో, వీఆర్ఏలు తిరిగి రెవెన్యూ శాఖలో చేరడానికి ప్రస్తుతం పలు శాఖలో పనిచేస్తున్న వీఆర్వో, వీఆర్ఏలు విఆర్ఓలకు సైతం ఈ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, అర్హులైన వారందరికీ గ్రామాలలో ఉద్యోగ విధులు నిర్వహించడానికి అర్హులైన అభ్యర్థులు ఈనెల,25-05-2025 రోజున GPO పరీక్ష లకు హాజరయ్యే (VRO / VRA) అభ్యర్థులందరూ తప్పకుండా కింది నియమాలను అనుసరించి పరీక్ష కేంద్రానికి హాజరు కావాలని అన్నారు.

**నియమ నిబంధనలు**

హాల్ టికెట్ పైన పాస్ పోర్ట్ సైజ్ ఫోటో అతికించి ఫోటో పైన ప్రస్తుతం పని చేస్తున్న కార్యాలయపు అధికారి సంతకంతో Attested చేయించాలి.

అభ్యర్థి Nominal Roll కోసం తమ వెంట మరొక పాస్ పోర్టు సైజ్ ఫోటో కాపీని తీసుకొని, అట్టి ఫోటో పైన కూడా ప్రస్తుతం పని చేస్తున్న కార్యాలయపు అధికారి యొక్క సంతకంతో Attested చేయించి పరీక్షా కేంద్రానికి హాజరు కాగలరు. (మొత్తం రెండు పాస్ ఫోటోలు. ఒకటి హాల్ టికెట్ పైన & రెండవది Nominal Roll కోసం) ఏవైనా సందేహాలు ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ 9493716990కి కాల్ చేయగలరనిఈ ప్రకటన ద్వారా తెలిపారు.

## పిల్లల చదువు ప్రభుత్వ బాధ్యత: దయానంద్ ముదిరాజ్

వనపర్తి, మే 21 తీన్మార్ న్యూస్: వనపర్తి నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ, చదువు పిల్లల హక్కు, చదివించడం సర్కార్ బాధ్యత అని స్పష్టం చేశారు. బుధవారం వనపర్తి పట్టణంలో మాట్లాడిన ఆయన, ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదులు, బెంచీలు, త్రాగునీరు, టాయిలెట్లు, టెక్ట్స్ బుక్స్, ల్యాబ్స్, లైట్లు, ఫ్యాన్స్ వంటి వసతులు మెరుగుపర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

యూనిఫామ్‌తో పాటు టై, బెల్ట్, షూస్ ను విద్యార్థులకు సమయానికి ఇవ్వాలని, మధ్యాహ్న భోజనాల గదులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తు ప్రభుత్వ పాఠశాలలపై ఆధారపడిందని, ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు. త్వరలో వనపర్తి నియోజకవర్గంలోని పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లను సందర్శించనున్నట్లు వెల్లడించారు.



## పోస్టుమెట్రిక్ స్కాలర్షిప్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా షెడ్యుల్ కులముల అభివృద్ధి శాఖ అధికారి**

మహబూబాబాద్ జిల్లా, మే 21 (తీన్మార్ న్యూస్): 2024- 25 సంవత్సరానికి గాను మహబూబాబాద్ జిల్లాలో చదువుతున్న ఎస్సీ /ఎస్టీ/ బీసీ/ ఓసి/ఈ బి సి విద్యార్థులు పోస్టుమెట్రిక్ స్కాలర్షిప్ కొరకు ఆఖరి తేదీ 31. 05.2025 ఉన్నందున www.telanganaepass. cgg.gov.in వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోగలరని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎం. నరసింహస్వామి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.



# వన్ నేషన్, వన్ ఎలక్షన్ పై నిర్వహించిన ఉపన్యాసాన్ని వీక్షించిన సిబ్బంది



వరంగల్, మే 21 (తీన్మార్ న్యూస్): ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో), డిల్లీలో మే 21 బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించిన వన్ నేషన్, వన్ ఎలక్షన్ అనే అంశంపై ప్రత్యేక అతిథి ఉపన్యాసాన్ని భారత ప్రభుత్వ వ్యవసాయ రైతు సంక్షేమ మరియు గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ముఖ్యోపన్యాసం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన్ నేషన్ - వన్ ఎలక్షన్ ద్వారా దేశంలో ఒకేసారి అన్ని రాష్ట్రాలకు ఎన్నికలను నిర్వహించవచ్చని దానికి మానవ వనరులు ఉపయోగం తగ్గుతుందని, అదేవిధంగా అధిక ఖర్చును కూడా తగ్గించవచ్చని, వన్ నేషన్ ,వన్ ఎలక్షన్ యొక్క ప్రాధాన్యతను, భవిష్యత్ ఉపయోగాలను వివరించడం జరిగింది. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ సునీల్ బన్సాల్ కూడా ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది. ఇగ్నో వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమా కాంజిలాల్ సమక్షంలో నిర్వహించిన ఈ ఉపన్యాసాన్ని దేశవ్యాప్తంగా జ్ఞాన్ దర్శన్ టీవీ ఛానల్, మరియు పలు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయబడిన ఈ ఉపన్యాసాన్ని ఇగ్నో హైదరాబాద్ రీజినల్ సెంటర్ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ కె. రమేష్ మరియు అసిస్టెంట్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ బొల్లా రాజు వీక్షించగా, వరంగల్ అధ్యయన కేంద్రం నుంచి లాల్ బహదూర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డి.హెచ్ రావు మరియు స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ ఎస్వీ రమణారెడ్డి, ఇగ్నో సిబ్బంది, అకాడమిక్ కౌన్సిలర్లు డాక్టర్. కె.శ్రవణ్ కుమార్ ఇగ్నో లెర్నర్స్ వీక్షించడం జరిగింది.

# అంగన్వాడీ కేంద్రాలలో పనులను త్వరగా పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ జిల్లా, మే 21 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి, ఇతర అంశాలపై శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాలలో చేపట్టిన తాగునీరు, విద్యుత్, అభివృద్ధి పనుల పురోగతిని గురించి సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో కొనసాగుతున్న తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్ పనులను వీలైనంత తొందరగా పూర్తి చేయాలన్నారు. దాదాపుగా అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ కనెక్షన్ల ఇవ్వడం పూర్తికావచ్చింది అని పేర్కొన్నారు. అదేవిధంగా వరద నష్ట ప్రభావంతో 27 అంగన్వాడీ కేంద్రాలలో పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి 24 అంగన్వాడీ కేంద్రాలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డిడబ్ల్యూఓ జయంతి, సిపిఓ సత్యనారాయణరెడ్డి, పి ఆర్ ఈఈ ఆత్మ రావ్, ఈ ఈ నరేందర్ రెడ్డి ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య**



హనుమకొండ జిల్లా, మే 21 (తీన్మార్ న్యూస్): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవల కోసం ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యాధికారులకు సూచించారు. ఆరోగ్య కేంద్రం పరిసరాలను సందర్శించి అవుట్ పేషంట్ రోగులతో కలెక్టర్ మాట్లాడారు. మెడికల్ ఆఫీసర్ కార్యాలయాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు సిబ్బంది హాజరు పట్టికను, స్టాక్ రిజిస్టర్, మెయింటెనెన్స్ రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, మెడికల్ ఆఫీసర్ స్వాతి, ఏపీవో రాజిరెడ్డి, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన వైద్య సేవలతో ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, మే 21 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. బుధవారం, జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు విభాగాలను కలియ తిరుగుతూ ఒక్కో విభాగం పనితీరును పరిశీలించి, వైద్యులకు తగిన సూచనలు చేశారు. వైద్యులు, సిబ్బంది విధులకు సమయానికి రావాలని ఆదేశించారు. రోగులకు నిత్యం అందుబాటులో ఉండాలని, వివిధ రోగాలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రి లోపల, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. దవాఖానాలో చికిత్స పొందుతున్న రోగులను ఆప్యాయంగా పలకరిస్తూ, వసతులు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వైద్యం సమయానికి అందిస్తున్నారా? లేదా? వైద్యులు ఎలా చూస్తున్నారు? వైద్య చికిత్సలు మంచిగా అందుతున్నాయా? ఔషధాలన్నీ ఆస్పత్రిలోనే ఇస్తున్నారా? అని ఆరా తీశారు. ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు వృథా చేసుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో కల్పిస్తోన్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే సీటీ స్కాన్ సేవలను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని, లాప్రోస్కోపీ సేవలు, డెంటల్ సేవల్లో భాగంగా రూట్ కెనాల్ సేవలను మరింతగా పెంచాలన్నారు. ఆసుపత్రిలో పలు విభాగాల్లోని ఏసీలను పునరుద్ధరించాలని, పూర్తిగా పనికిరాకుండా ఉంటే కొత్తవి అమర్చాలని ఆదేశించారు. యూడీఐడీ కేటాయింపు కోసం దివ్యాంగులను ఎక్కువ సేపు వరకు వేచి ఉండేలా చేయకుండా, వెంటవెంటనే వారిని పరీక్షించాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసిన లిఫ్ట్ ని తనిఖీ చేసి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే విధంగా ఎంసీహెచ్ లో కూడా లిఫ్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ హెచ్ఓడీలు, వైద్యులతో సమావేశమయ్యారు. ఆస్పత్రిలో సమస్యల గురించి వైద్యులతో చర్చించారు. ఆస్పత్రిలో వైద్య పరికరాల కొరత లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని, ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్య చికిత్సలతో పాటు మౌలిక వసతులను కూడా మెరుగుపరచాలని సూచించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తోన్న వైద్య కళాశాలను సందర్శించి, పర్యవేక్షించారు.

మెడికల్ కళాశాల నిర్మాణ పనులను, విద్యార్థుల వసతి గృహం నిర్మాణంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్యం కోసం వేసే పైప్ లైన్స్, ప్రహారీ గోడ, మూత్రశాలలు, మరుగుదొడ్లు, తదితరాల వంటి వాటిపై ఇంజనీరింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ గోపాల్ రావు, డీఆర్డీఏ వసంత, ఇతర సంబంధిత అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ కెనాల్ పెండింగ్ భూసేకరణ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 21 (తీన్మార్ న్యూస్): సీతారామ ఎత్తిపోతల పథకం కెనాల్ భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సీతారామ ఎత్తిపోతుల పథకం కెనాల్ భూ సేకరణ పై ఇరిగేషన్ మరియు సర్వే అధికారులతో కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీతారామ కెనాల్ నిర్మాణానికి భూసేకరణ కోసం గ్రామసభలు నిర్వహించాలన్నారు. జిల్లావ్యాప్తంగా వారం రోజుల్లోగా గ్రామసభలు నిర్వహణ పూర్తి చేయాలన్నారు. కాల్వల ఏర్పాటుతో రైతులకు భూమి విలువ పెరుగుతుందని అవగాహన కల్పించాలన్నారు. ఇరిగేషన్ అధికారులు సర్వేయర్లు సమన్వయంతో భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేయర్లకు అవసరమైన ఆధునిక యంత్ర పరికరాలు, లాప్టాప్ లు అందజేస్తామన్నారు. భూ సర్వే లో ఆధునిక పద్ధతులను అవలంబించి వేగవంతంగా భూ సర్వే పూర్తి చేయాలన్నారు. భూ సర్వే లో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఇరిగేషన్ అధికారులు జిల్లావ్యాప్తంగా ఉన్న చెరువులలో పూడిక తీయు విధంగా ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. చెరువుల వద్ద మార్కింగ్ ఏర్పాటు చేసి అవసరమైన రైతులకు పొలాల్లో ఉపయోగించుకునేందుకు మట్టిని తీసుకు వెళ్లే విధంగా పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలన్నారు. చెరువులన్నిటిలో పూడిక తీయడం ద్వారా నీటి నిల్వలు పెంచుకోవచ్చని ఆయన అధికారులకు సూచించారు. అధికారులందరూ దీనిని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి అన్ని చెరువుల్లో పూడిక తీత పనులు చేపట్టాలన్నారు. చెరువులు మరియు కాలువల వెంట సుబాబులు, తంగేడు తాటి చెట్లను విస్తృతంగా నాటే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కాల్వల వెంట పిల్ల కాలువల నిర్మాణం మరియు పరిశుభ్రత పాటించాలని అధికారులను ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అవసరమైన సాండ్ బ్యాగులు అందుబాటులో ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు కాశయ్య, సుమ, ఇరిగేషన్ శాఖ ఎస్సీ శ్రీనివాస్ రెడ్డి, ఈ ఈలు అర్జున్ రావు, సురేష్ కుమార్ అశ్వరావుపేట, ఇల్లందు ఈఈ చారి, మరియు డి ఈ లు,సర్వేయర్లు పాల్గొన్నారు.

# ఈ నెల 26 నుండి లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ ప్రారంభం

**స్థానిక CJIT లో శిక్షణ**

**ఒరిజినల్ సర్టిఫికెట్ లు తప్పనిసరి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, మే 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థులు జిల్లా నుండి మొత్తం 225 మంది దరఖాస్తు చేసుకున్నారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. మొత్తం 50 పని దినాల శిక్షణలో భాగంగా ఈ నెల 26 వ తేదీ నుండి ఉదయం 8 గంటలకు స్థానిక CJIT కాలేజ్ లో శిక్షణ ప్రారంభం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అయితే అభ్యర్థులు ఈ శిక్షణకి ఒరిజినల్ డాక్యుమెంట్ లతో హాజరు కావాలని, లేని యెడల వారు కట్టిన ఫీజు వ్యర్థం అవుతుందన్నారు.

# పాడి ప్రొక్యూర్మెంట్ సెంటర్లలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



వరంగల్ జిల్లా, మే 21 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం ఖిలా వరంగల్ మండలంలోని తిమ్మాపూర్ నక్కలపల్లి రోడ్డులోని పద్మావతి ఇండస్ట్రీ మరియు మహాలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్, పర్వతగిరి మండలం కొంకపాక, చౌటపల్లి, జమాల్పూర్ గ్రామాల్లోని పాడి ప్రొక్యూర్మెంట్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సెంటర్లనుండి వచ్చిన ధాన్యాన్ని లారీ ట్రాన్స్ పోర్ట్ ల ద్వారా త్వరగా దిగుమతి చేయాలని మిల్లర్లకు ఆదేశించారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో ధాన్యం తడిసిపోకుండా, టార్పాలిన్ అందుబాటులో ఉండేలా చూడాలని,తడిసిన ధాన్యాన్ని వెంటనే ఎండబెట్టి తడి ఆరిన ధాన్యాన్ని మిల్లులకు చేర్చేందుకు ధాన్యం కొనుగోలు సెంటర్ నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఓ నీరజ, డిఎంసివిల్ సప్లై అధికారి సంధ్యారాణి మిల్లర్ యజమాన్యం సంబంధిత పిపి సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీది ఒకే కుటుంబం: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి మే 21 తీన్మార్ న్యూస్ : వనపర్తి పట్టణంలోని కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్లో బుధవారం సాయంత్రం జరిగిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్ల చరిత్ర కలిగి ఉందని, ఇది ఒకే కుటుంబంలా పనిచేస్తోందని అన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు కచ్చితంగా వస్తాయని, పాత కొత్త తేడా లేకుండా అందరూ ఐక్యంగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదని పేర్కొన్నారు. ఇందిరమ్మ భరోసా, మహిళల ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, విద్యుత్, వంట గ్యాస్ సబ్సిడీలు వంటి పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వనపర్తికి జరిగిన అన్యాయాన్ని, కాంగ్రెస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తు చేశారు. ఈ సమావేశంలో చిన్నారెడ్డి, శివసేన రెడ్డి, %బూజజ% పరిశీలకులు సంజీవ్ ముదిరాజ్, గౌరీ సతీష్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



# బహిర్గతం చేయరాని విషయాలపై వ్యాఖ్యలా?

దేశ సార్వభౌమాధికార విషయంలో ఏ పార్టీ అయినా ఒక్కటిగా ఉండాల్సిందే. అంతర్జాతీయ విషయాల్లో ఏకముఖంగా సాగాలి. ఇటీవలి పాక్‌తో కాల్పుల ఘటనకు సంబంధించి అందరూ ఒక్కతాటిపైనే ఉన్నట్లు కనిపించినా మెల్లగా స్వరం మారుస్తున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ తీరు అనుమానాస్పదంగా ఉంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీల వ్యాఖ్యలు రక్షణ దళాల సమర్థతను శంకించేలా ఉన్నాయి. నిజానికి పహల్గామ్ దాడి తరవాత కూడా పిచ్చికూతలు కూసిన వారి వ్యాఖ్యలను పాకిస్థాన్ రికార్డు చేసి, వాటిని ప్రపంచ దేశాల ముందుంచింది. పహల్గామ్ దాడి విషయంలో హిందువువేనా అని నిర్ధారించుకుని కాల్పులు జరిపారు. దీనిపై కొందరు నేతలు అవాకులు చవాకులు పేలారు. అదంతా ఉత్తిదేనని, అలాంటిదేమీ జరగేలదని కొందరు అన్నారు. ఇప్పుడేమో ఖర్గే, అసలది యుద్ధమే కాదు..చిన్న యుద్ధమే అంటూ దీరాలు తీస్తున్నారు. రాహుల్ మాత్రం మనవి ఎన్ని విమానాలు కూలాయని ఆరా తీస్తున్నారు. ఇవన్నీ ప్రభుత్వానికి సంబంధించిన వ్యవహారాలు. అనుమానాలు ఉంటే రక్షణశాఖ అధికారులను కలిసి తెలుసుకోవచ్చు. అలాగే తెలుసుకున్న సమాచారాన్ని గుట్టు చప్పుడు కాకుండా కాపాడుకోవాలి. తాజాగా జరిగిన భారత్–పాకిస్తాన్ ఘర్షణలతో అర్ధాంతరంగా రెండు దేశాలు కాల్పుల విరమణకు ఒప్పుకోవడం వెనక కారణాలు చెప్పాలని కూడా కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. కాంగ్రెస్ తదితర పార్టీల తీరు కేవలం పాక్‌కు మాత్రమే అనుకులంగా ఉంటుందని అర్థం చేసుకోవాలి. ఇది చిన్నపాటి యుద్ధమేనని, కాల్పులు ఎందుకు ఇరమించారని నిలదీస్తున్నారు. మనవి ఎన్ని విమానాలు కూలాయని రాహుల్ అంటున్నారు. శశిథరూర్‌ను విదేశీశాకు వెళ్లే బృందందలో ఎంపిక చేస్తే తట్టుకోవడం లేదు. గతంలో ఐక్యరాజ్యసమితిలో పనిచేసిన అనుభవం థరూర్‌కు ఉంది. ఇకపోతే అమెరికా తీరు కూడా అనుమానాస్పదంగా ఉంది. పాక్, భారత్ ఘర్షణలతో తమకు సంబంధం లేదని స్పష్టం చేస్తూ వచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అకస్మాత్తుగా తామే రెండు దేశాలను ఒప్పించి, కాల్పుల విరమణకు దోహదం చేశామని చెప్పుకోవడం ..తరవాత నా ప్రమేయం లేదనడం వంటివన్నీ చూస్తున్నాం. అయితే ఇందులో అమెరికా ప్రమేయం లేదని భారత్ పదేపదే స్పష్టం చేస్తూ రావడం గమనిస్తే తెరవెనుక చీకటి రహస్యాలు దాగి ఉన్నాయనే అనుమానాలు కలుగుతున్నాయి. ముందురోజు కూడా ఈ ఘర్షణ విషయంలో జోక్యం చేసుకోనని చెబుతూ వచ్చిన అమెరికా అంత అకస్మాత్తుగా ఎందుకు కాల్పుల విరమణ జరపాలని రెండు దేశాలపై ఒత్తిడి తెచ్చిందన్నది కూడా ముఖ్యమే. ఇజ్రాయిల్‌ను, రష్యాను ఇలాంటి సందర్భాల్లో ఒత్తిడి చేయలేక పోయింది. తన మాట వినకపోతే వాణిజ్య సంబంధాలు నిలిపివేస్తామని బెదిరించడంతో రెండు దేశాలు దారికి వచ్చాయని స్వయంగా డొనాల్డ్ ట్రంప్ పేర్కొనడం గమనార్హం. ఇదే సమయంలో పాకిస్తాన్ అణుస్థావరం అని చెబుతున్న కిరానా హిల్స్ వద్ద భారత్ వైమానిక దళం క్షిపణులు ప్రయోగించడంతో అణుధార్మికత లీకేజీ జరగడంతో అమెరికా రంగంలోకి దిగి ఒత్తిడి తెచ్చిందనే ప్రచారం కూడా జరుగుతోంది.అయితే, అక్కడ అణుస్థావరం ఉన్నట్లు తమకు తెలియదని, ఆ ప్రాంతంలో అసలు తాము క్షిపణులనే ప్రయోగించలేదని భారత వైమానిక దళాధికారి స్పష్టం చేశారు. కిరానా హిల్స్ లో ఎలాంటి లీకేజీ జరగలేదని 'ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఎమ్జంగ్గ÷న్సీచెబుతోంది. అసలు కిరానా హిల్స్‌పై వస్తున్న వార్తలపై పాకిస్తాన్ ఎందుకు మౌనం పాటిస్తోంది? దాయాది దేశం కిరానా హిల్స్ విషయంలో ఏమైనా దాచిపెడుతుందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. పాకిస్తాన్ భారత్‌పై అణ్వస్త్రాలు ప్రయోగించ డానికి సిద్ధమవుతుండగా, కట్టడి చేసేందుకు భారత్ క్షిపణి ప్రయోగించిందనే కథనాలు కూడా వెలువడ్డాయి. అణుదాడుల గురించి దాయాది దేశం నుంచి ఎటువంటి సంకేతాలు రాలేదని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తాజాగా తేల్చి చెప్పారు. బరోవైపు పాక్ అణుదాడి హెచ్చరికలను ప్రధాని మోడీ కూడా కొట్టి పారేశారు. ఇలాంటి హెచ్చరికలతో భారత్‌ను బెదరించలేదరని అన్నారు. కిరానా హిల్స్ ప్రాంతంలో అణ్వస్త్రాల స్థావరం ఉందని, రెండు దేశాల ఘర్షణ ఆ ప్రాంతానికి ఎక్కడ విస్తరిస్తుందో అన్నభయంతోనే కాల్పుల విరమణ జరిగే విధంగా రెండు దేశాలకు అమెరికా నచ్చచెప్పే ప్రయత్నం చేసిందని భావించాల్సి వస్తుంది. ఆ ప్రయత్నం కూడా రష్యా– ఉక్రెయిన్ మధ్య శాంతి చర్చల మాదిరిగా సుదీర్ఘంగా చర్చలతో కాలయాపన చేయకుండా తక్షణమే అమలులోకి వచ్చే విధంగా ప్రయత్నం జరిగిన్నట్లు స్పష్టం అవుతుంది. విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ స్థాయి సంఘం సమావేశంలో ఈ ఘర్షణలతో జరిగిన దాడులు, నష్టాల వివరాల గురించి పలువురు ఎంపిలు ప్రశ్నించగా 'జాతీయ భద్రత' దృష్ట్యా అటువంటి వివరాలు వెల్లడించ లేమని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొనడం గమనార్హం. ఏదేమైనా ఇటీవల చోటు చేసుకున్న భారత్ పాకిస్థాన్ ఘర్షణలకు సంబంధించి ప్రభుత్వ వాదనను విశ్వసించాల్సిందే. ఇందులో ఈకలు పీకాల్సిన పనిలేదు. గతంలో ఇందిర చేసిందే యుద్ధం..,.మోడీ యుద్ధం ఏమీ చేయలేదనడం కూడా సరికాదు. కాంగ్రెస్ నేతలు ఆచితూచి మాట్లాడితే మంచిది. దేశం ముందు అంతా సమానమే. మన భద్రత, సార్వభౌమాధికారం కూడా ముఖ్యమే. ఇలాంటి సమయంలో అనవసర వ్యాఖ్యలు చేసి ప్రపంచం ముందు మనలను మనం చులకన చేసుకోరాదు. ఈ విషయంలో ఖర్గే , రాహుల్ తదితరులు సంయమనం పాటించాలి. అతిగా మాట్లాడి పాకిస్థాన్‌కు ఉప్పందించే ప్రయత్నం చేయరాదు.

# కిరానా హిల్స్ అణుస్థావరమా...

**లేక అమెరికా అణ్వాయుధ నిల్వలా**

**ప్రపంచవ్యాప్తంగా చెలరేగుతున్న అనుమనాలు**




**న్యూఢిల్లీ,మే 21 :** పాకిస్థాన్ సర్గోదా జిల్లాలోని కిరానా హిల్స్‌లో అణు దాడులకు ఉపయోగించే టాక్టికల్ న్యూక్లియర్ వార్‌హెడ్‌లను ఉంచినట్లు వెలువడిన కథనాల పట్లనే మొత్తం ప్రపంచం నేడు దృష్టి సారిస్తోంది. ఇంతకూ ఇవి పాక్‌కు చెందినవా లేక, అమెరికా ఇక్కడ దాచిందా అన్న ప్రశ్న వస్తోంది. అంతర్జాతీయ సమాజం కూడా దీనిపై అనుమానాలు వ్యక్తం చే÷–తోంది. కిరానాహిల్స్ సమీపంలో అణుస్థావరాలపై భారత్ వైమానిక దాడుల తరవాతనే హఠాత్తుగా పాక్ కాల్పుల విరమణ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ట్రంప్ కూడా దీనిని సమర్థించారు. అందుకే ఇప్పుడు పాక్, అమెరికాల తీరుపై అనుమానాలు వస్తున్నాయి. పాక్‌కు అనుకూలంగా అమెరికా మాట్లాడడం కూడా అనుమానాలు కలిగిస్తున్నాయి. ఎందుకంటే కిరానాహిల్స్‌కు దాదాపు 20 కిలోమీటర్ల దూరంలోనే ముసఫ్ ఎయిర్ బేస్ ఉంది. భారత్ దాడి చేసిన 11 ఎయిర్ బేస్‌లలో ఇది ఒకటి. ఇక్కడి నుంచి కిరానా హిల్స్‌కు కనెక్షన్ ఉందని అంటున్నారు. దీంతో ఇక్కడే వార్‌హెడ్లకు నష్టం జరిగి రేడియో యాక్టివ్ రిలీజ్ అయ్యి ఉండొచ్చని విశ్లేషణలు వెలువడు తున్నాయి. ఇక్కడే భారీ విధ్వంసం సృష్టించే అణు దాడులు చేసే స్ట్రాటజిక్ న్యూక్లియర్ వార్‌హెడ్లను పాక్ నిల్వచేసిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెలవరించింది. ఈ నేపథ్యంలో ఇక్కడ అణుధార్మికత వెలువడి ఉండవచ్చన్నది ఆ కథనాల సారాంశం. అమెరికాకు చెందిన సిఐఎ మాజీ అధికారి డెరెక్ గ్రాస్మన్ కూడా ఈ వాదనను బలపర్చారు. ఇదే సందర్భంలో పాకిస్తాన్‌లోని ఎయిర్ బేస్‌లపై భారత్ దాడి చేసిన తర్వాత అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎనర్జీకి చెందిన న్యూక్లియర్ ఎమర్జెన్సీ సపోర్ట్ ఎయిర్ క్రాఫ్ట్ బి350 ఎంఎంఎస్ పాక్ గగనతలంలోకి వచ్చినట్లు పలు అంతర్జాతీయ వార్తా సంస్థలు కథనాలు ప్రచురించాయి. ఈ విమానం ద్వారా రేడియోధార్మిక యాక్టివిటీని అంచనా వేస్తారు. అణు కర్మాగార ప్రమాదాల తర్వాత రేడియేషన్ లీక్‌లను పర్యవేక్షించడం, రేడియో లాజికల్ సంఘటనల సమయంలో అత్యవసర సేవలకు ఈ విమానాన్ని మోహరిస్తారు. ఈ పరిణామాలు అన్నింటిని లోతుగా విశ్లేషణ జరిపితే భారత్‌పై అణ్వస్త్రాలను ఉపయోగించే ప్రయత్నం పాకిస్తాన్ చేసిన దాఖలాలు కనిపించకపోయినా కిరానా హిల్స్ ప్రాంతంలో అణ్వాయుధ స్థావరం నెలకొన్నట్లు మాత్రం స్పష్టం అవుతుంది. అయితే, అమెరికా ఆదుర్దాగా ఈ విషయంలో స్పందించడం బట్టి చూస్తుంటే ఈ స్థావరం పాకిస్థాన్‌కు చెందింది కాకపోవచ్చని, అమెరికాకు సంబంధించినది కావచ్చనే అనుమానాలు బలంగా వ్యాపిస్తున్నాయి. కిరానా హిల్స్‌కు సంబంధించిన చిత్రాలను గూగుల్‌లో వెడల్పుగా చేసి చూస్తుంటే అక్కడ భూగర్భంలో భారీ స్థావరాలు ఉన్నట్లు స్పష్టం అవుతుంది. ఒక చిత్రంలో 2019 అక్టోబర్‌లో పాకిస్తాన్‌లోని కిరానా హిల్స్‌లోని అటువంటి అణు బంకర్లలో ఒకదానిలోకి ఏదో ఒకటి తీసుకువెళు తున్న దృశ్యం కనిపిస్తుంది. సుమారు 150 విశాలమైన బంకర్లు ఉన్నట్లు, ఒకొక్క బంకర్ ద్వారమే 120 మీటర్ల వరకు ఉన్నట్లు చిత్రాలు కనిపిస్తున్నాయి. ఆ బంకర్లు బలమైన లోహాలతో తయారు చేసి ఉండవచ్చని, వాటిని ఇసుకతో కప్పి, చెట్లు వచ్చే విధంగా చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రపంచంలో బహుశా మరెక్కడా ఇంతటి భారీ బంకర్లు, విశాలమైన ప్రాంగణాలలో సైనికులకు లేకపోవచ్చని కూడా అంచనా వేస్తున్నారు. అంతటి భారీ బంకర్లను నిర్మించే సామర్థ్యం, ఆర్థికంగా వెసులుబాటు పాకిస్తాన్‌కు ఉండే అవకాశం లేదని, అమెరికా స్వయంగా తన సైనిక ప్రయోజనాలకోసం నిర్మించుకొని ఉండవచ్చనే అనుమానాలు కూడా ఈ సందర్భంగా కలుగుతున్నాయి. పైగా, వ్యూహాత్మకంగా కిరానా హిల్స్ భౌగోళిక ప్రాంతం నెలకొన్న ప్రాధాన్యత కూడా ఈ సందర్భంగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ప్రపంచంలో అమెరికా తర్వాత అతి పెద్ద సైన్యం కలిగిన రష్యా, చైనా దేశాలు ఇక్కడకు సమీపంలో ఉన్నాయి. ఇక్కడి నుండి దక్షిణాసియా, ఆగ్నేయాసియా దేశాలపై క్షిపణులు, అణ్వస్త్రాలను ప్రయోగించేందుకు సౌలభ్యంగా ఉంటుంది. ముఖ్యంగా ప్లూటోనియం డర్టీ బాంబులను ఉపయోగించి మొత్తం భారతదేశపు సామర్థ్యంపై రేడియేషన్ ప్రభావం కలిగించే అవకాశం ఉంటుంది. అంటే సగానికి పైగా ప్రపంచంపై సైనికంగా ఆధిపత్యం వహించేందుకు వ్యూహాత్మకంగా అనుకూలంగా ఉండే ప్రాంతంగా రక్షణ రంగ నిపుణులు భావిస్తున్నారు.మరోవంక, తమ దేశ అణ్వస్త్రాలపై భారత్ దాడి చేసిందని ఒప్పుకుంటే అంతర్జాతీయ వేదికపై తమ పరువు పోతుందన్న ఆలోచనలో దాయాది దేశం ఉన్నట్లు నిపుణులు అంటున్నారు. అంతేకాదు, ఈ అంశంపై దేశ ప్రజలకు కూడా సమాధానం చెప్పాల్సి వస్తుందని పాకిస్తాన్ భయపడి ఉండొచ్చని విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఎందుకంటే, న్యూక్లియర్ వార్‌హెడ్స్ కూడా రక్షించుకోలేనంత శక్తిహీనంగా పాలకులు తయారయ్యారని స్వదేశంలోనే ఇబ్బందికర పరిస్థితి తలెత్తే అవకాశం ఉంది. దానితో కిరానా హిల్స్‌లో వాస్తవ పరిస్థితిని ప్రపంచానికి తెలియకుండా దాచిపెడుతున్నట్లు తెలుస్తోంది. అందుకనే కిరానా హిల్స్‌లో అణ్వస్త్రాలు ఉన్నాయనే కథనాలు అంతర్జాతీయంగా ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే, ఈ కథనాలపై పాకిస్తాన్‌తో పాటు అమెరికా, చైనా, రష్యా వంటి దేశాలు సహితం మౌనం వహిస్తూ ఉండటం గమనార్హం. భారత్ కేవలం పాకిస్తాన్ అణ్వస్త్రాలు ప్రయోగించే ప్రయత్నం చేయలేదని మాత్రమే చెప్పింది గాని, అక్కడ అటువంటి ఆయుధాలు లేవని మాత్రం చెప్పడం లేదు. పైగా ఈ పరిణామాలపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆందోళన వ్యక్తం చేస్తూ ఆ దేశంలోని అణ్వస్త్రాలను ఐఎఇఎ పర్యవేక్షణ కిందకు తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదానికి నిలయంగా ఉన్న దేశంలో అణ్వస్త్రాలు ప్రపంచ శాంతికి ప్రమాదకారి కాగలవని ఆయన హెచ్చరించారు. కానీ, ఆయన వ్యక్తం చేసిన ఆందోళనలపై పాకిస్తాన్ సైతం స్పందించే ప్రయత్నం చేయడం లేదు. ఈ విషయమై ఇప్పటి వరకు తాము అణ్వస్త్రం గల దేశం అంటూ భారత్‌ను బెదిరిస్తూ వస్తున్న పాకిస్తాన్ తాజా ఘటనలతో వాటిని నేలమట్టం చేయగల సామర్థ్యం భారత్‌కు ఉందనే సంకేతం ఇచ్చినట్లయింది. పాకిస్తాన్‌కు అణుదాడి ఆలోచన వచ్చే లోపే ఆ స్థావరాలను నామరూపాల్లేకుండా చేస్తామన్న సంకేతాలను భారత్ ఇచ్చినట్టు కావడంతో భారత్ చేసిన ఈ హెచ్చరికను పాకిస్తాన్ బహిరంగంగా ఒప్పుకోలేక మౌనం పాటిస్తుందా? అనే అనుమానం కూడా కలుగుతోంది.


# దేశంలో మళ్లీ కరోనా బెల్స్

**ముంబైలో అత్యధికంగా పాజిటివ్ కేసులు**

**జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించిన ప్రభుత్వం**

**న్యూఢిల్లీ,మే 21 :** దక్షిణాసియాలో కొవిడ్–19 మళ్లీ విజృంభిస్తోంది. భారత్‌లోనూ కరోనా వైరస్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం దేశంలో 257 యాక్టివ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. అయితే, మరణాలు కూడా సంభవిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఏడాది జనవరి నుంచి మహారాష్ట్ర లో ఏకంగా వందకుపైగా పాజిటివ్ కేసులు నిర్ధారణ అయినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. మొత్తం 6,066 స్వాబ్ టెస్టులు చేయగా 106 కేసులు పాజిటివ్‌గా తేలినట్లు చెప్పారు. అందులో కేవలం 101 మంది ముంబైకి చెందిన వారే ఉండటం గమనార్హం. మిగిలిన వారు థానే, పూణె, కొల్హాపూర్‌కు చెందిన వారుగా పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 52 పాజిటివ్ కేసులు ఉన్నట్లు వెల్లడించారు. వీరిలో 16 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. జనవరి నుంచి రెండు కొవిడ్ సంబంధిత మరణాలు కూడా నమోదైనట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంగళవారం తెలిపింది. మరణించిన వారిలో ఒకరు క్యాన్సర్ రోగి అని పేర్కొంది. దేశంలో కొవిడ్ పరిస్థితి నియంత్రణలో ఉందని, ఆందోళన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు పరిస్థితిని జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నామని తెలిపింది. జలుబు, దగ్గుతో బాధపడుతున్న రోగులతోపాటు ఊపిరితిత్తుల వ్యాధులకు సంబంధించిన రోగుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని దవాఖానలను ఆదేశించింది.

సింగపూర్, చైనా, థాయ్‌లాండ్‌లో కొవిడ్ పెరుగుదల తీవ్రంగా ఉంది. ఏప్రిల్ చివరి వారంలో 11వేల కేసులు సింగపూర్‌లో నమోదుకాగా, మే మొదటి వారానికి ఆ సంఖ్య 14,000 దాటింది. హాంకాంగ్‌లో మే మొదటివారంలో 1000కిపైగా కొత్త కేసులు నమోదుకాగా, 33 మంది ప్రాణాలు కోల్పోయారు. చైనాలోనూ కొవిడ్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయని, ఫ్లూ లక్షణాలతో దవాఖానల్లో చేరే వారి సంఖ్య సాధారణం కంటే రెట్టింపు ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఆసియా దేశాల్లో ప్రస్తుతం వైరస్ వ్యాప్తికి జేఎన్.1, దాని సబ్‌వేరియంట్‌లే కారణమని అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్‌ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్‌ల వ్యాప్తి ఎక్కువగా ఉన్నదని సింగపూర్ తెలిపింది.





# రాజీవ్‌గాంధీకి కాంగ్రెస్ నేతల నివాళి

**ఎన్నో సంస్కరణలు ప్రవేశ పెట్టారన్న ఖర్గే**

**తండ్రితో జ్ఞాపకాలను నెమరు వేసుకున్న రాహుల్**

**న్యూఢిల్లీ,మే 21 :** భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ నేడు 34వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ తనయుడు, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీతోపాటు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గేలు ఢిల్లీలోని వీర్ భూమి రాజీవ్ స్మారక స్తూపం వద్ద నివాళులర్పించారు. వీరితోపాటు కాంగ్రెస్ నేత సచిన్ పైలట్, ఇతర కాంగ్రెస్ నేతలు కూడా స్మారక ప్రదేశంలో రాజీవ్‌కి ఘనంగా నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆయనను భారతదేశ ముద్దుబిడ్డ అని అభివర్ణించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలని ప్రస్తావిస్తూ ఖర్గే ఎక్స్ పోస్టు చేశారు. రాజీవ్‌గాంధీ నేతృత్వంలోనే 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం, పంచాయతీరాజ్‌ను బలోపేతం చేయడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే టెలికాం, ఐటి విప్లవానికి నాయకత్వం వహించారు. కంప్యూటరీకరణను అమలు చేశారు. సమ్మిళిత అభ్యాసంపై దృష్టి సారించిన కొత్త విద్యావిధానాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఆయనదే. రాజీవ్‌గాంధీ లక్షలాది మంది భారతీయులలో ఆశను ప్రేరేపించారు. 21వ శతాబ్దపు సవాళ్లు, అవకాశాలకు భారతదేశాన్ని సిద్ధం చేయడంలో ఆయన దార్శనికత, సాహసోపేతమైన నిర్ణయాలు కీలకపాత్ర పోషించాయి అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ÷ాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాహుల్ తన తండ్రి రాజీవ్‌తో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఈ ఫొటోకు జతగా 'నాన్న మీ జ్ఞాపకాలు నన్ను ప్రతి అడుగులోనూ నడిపిస్తాయి. మీ నెరవేరని కలలను నిజం చేయడమే నా సంకల్పం. నేను వాటిని ఖచ్చితంగా నెరవేరుస్తాను' అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ÷ాజీవ్‌గాంధీ 40 ఏళ్ల వయసులోనే ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అక్టోబర్ 1984 నుంచి 1989 డిసెంబర్ 2 వరకు ఆయన ప్రధానిగా ఉన్నారు. తమిళ ఈలం ఆత్మాహుతి దాడిలో ఆయన దుర్మరణం చెందారు.

# ఢిల్లీ ఇక ఇంటికే!



## ప్లేఆఫ్స్‌కి దూసుకెళ్లిన ముంబై

ఐపీఎల్లో భాగంగా నేడు జరిగిన కీలక మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ ఢిల్లీపై ఘన విజయం సాధించింది. ఈ విజయంతో ప్లేఆఫ్స్ బర్త్ ఖరారు చేసుకున్న ముంబై%ొ% ఇప్పటికే అర్హత పొందిన గుజరాత్, బెంగళూరు, పంజాబ్ జట్ల సరసన చేరింది. ఈ పరాజయంతో ఢిల్లీ జట్టు టోర్నమెంట్‌కి గుడ్‌బై చెప్పింది. ముంబై గ్రౌండ్ వాంఖడే వేదికగా జరిగిన మ్యాచ్‌లో 181 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీకి ఆరంభం నుంచే కష్టాలు మొదలయ్యాయి. బౌలర్ల ధాటికి తలొగ్గిన ఢిల్లీ 121 పరుగులకే కుప్పకూలింది. దీంతో ముంబై ఇండియన్స్ 59 పరుగుల తేడాతో విజయం సాధించింది. కాగా, ముంబై నిర్దేశించిన టార్గెట్ ఛేదించడంలో ఢిల్లీ బ్యాటర్లు పూర్తిగా విఫలమయ్యారు. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 4.2 ఓవర్లలో కేవలం 27 పరుగులకే ముగ్గురు కీలక బ్యాటర్లను కోల్పోయింది. కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ (6), కేఎల్ రాహుల్ (11), అభిషేక్ పోరేల్ (6) స్వల్ప స్కోర్లు చేసి పెవిలియన్ చేరారు. ఆ తర్వాత వచ్చిన సమీర్ రిజ్వీ (39), విప్రాజ్ నిగ్గం (20) మంచి ప్రయత్నం చేసినా, ముంబై బౌలర్ల దెబ్బకు ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయారు. మిగిలిన ఆటగాళ్లు ట్రిస్టన్ స్టబ్స్ (2), అషుతోష్ శర్మ (18), మాధవ్ తివారీ (3) అంచనాలను అందుకోలేకపోయారు. ముంబై బౌలర్లలో మిచెల్ శాంట్నర్ మూడు, జస్‌ప్రీత్ బుమ్రా మూడు వికెట్లు తీశారు. ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్, విల్ జాక్స్, కరణ్ శర్మ తలా ఒక్కో వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో ముంబై ప్లేఆఫ్స్ బరిలోకి అడుగుపెట్టగా, ఢిల్లీ జట్టు సీజన్‌కి వీడ్కోలు చెప్పింది.

## కటౌట్ ఎత్తుకెళ్లిన కమిన్స్..
### వీడియో చూస్తే నవ్వాగదు!

సన్‌రైజర్స్ హైదరాబాద్ సారథి ప్యాట్ కమిన్స్ మైదానంలో కాస్త గంభీరంగా కనిపించినా.. గ్రౌండ్ దాటితే చాలా కూల్‌గా ఉంటాడు. సొంత జట్టు ఆటగాళ్లతో పాటు ఇతర టీమ్స్ ప్లేయర్లతోనూ సులువుగా కలసిపోతాడు. యువకులు, ఇతర ఆటగాళ్లపై ఒత్తిడి పడకుండా ఉండేందుకు జోక్స్ కూడా వేస్తుంటాడు. తాజాగా అలాంటి ఓ పని చేసి అందర్నీ పొట్ట చెక్కలయ్యేలా నవ్వించాడు కమిన్స్. కటౌట్ ఎత్తుకెళ్లి ఊహించని విధంగా సర్‌ప్రైజ్ చేశాడు సన్‌రైజర్స్ సారథి. ఈ వీడియో చూస్తే మాత్రం నవ్వాగదు. అసలేం జరిగిందంటే..

**కటౌట్ పట్టుకొని..**

లక్నో సూపర్ జెయింట్స్-సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య మే 19న మ్యాచ్ జరిగింది. ఇందులో 6 వికెట్ల తేడాతో ఆతిథ్య జట్టును చిత్తు చేసింది కమిన్స్ సేన. 205 పరుగుల భారీ లక్ష్యాన్ని మరో 10 బంతులు ఉండగానే ఛేదించింది ఆరెంజ్ ఆర్మీ. దీంతో గెలిచి ప్లేఆఫ్స్ రేసులో నిలుద్దామని అనుకున్న పంత్ సేన ఆశలు ఆవిరయ్యాయి. విజయాల్లేక అల్లాడుతున్న ఎస్ఆర్‌హెచ్ ఈ గెలుపుతో ఊపిరి పీల్చుకుంది. కాగా, మ్యాచ్ ముగిసిన తర్వాత లక్నో ఓపెనర్ మిచెల్ మార్ష్ కటౌట్ తీసుకెళ్తూ కనిపించాడు కమిన్స్. ఆ కటౌట్‌తో సన్‌రైజర్స్ టీమ్ బస్‌లోకి వచ్చిన ప్యాట్.. మార్ష్ ఫొటో చూపిస్తూ తన ఫ్రెండ్ అని చెబుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కమిన్స్ చేసిన పనికి బస్‌లోని మిగిలిన ఆటగాళ్లంతా పడి పడి నవ్వారు. ఇది టీమ్ హోటల్ దగ్గర్లో తీసినదా లేదా లక్నో నగరంలోని మరేదైనా ప్రాంతంలో తీసిన వీడియోనా అనేది క్లారిటీ లేదు. ఇది చూసిన నెటిజన్స్.. బెస్ట్ ఫ్రెండ్స్ ఇలాగే ఉంటారేమోనని అంటున్నారు. వాటే ఫ్రెండ్‌షిప్ అని కామెంట్స్ చేస్తున్నారు.





## ఎక్స్‌ట్రా టైమ్ ఇప్పుడా
### తమకు అన్యాయం జరిగిందన్న నైట్‌రైడర్స్

న్యూఢిల్లీ: ఈ సీజన్ మధ్యలో ఐపీఎల్ మ్యాచ్‌లకు ఎక్స్‌ట్రా టైమ్ (అదనపు సమయం)ను కేటాయించడాన్ని కోల్‌కతా నైట్‌రైడర్స్ యాజమాన్యం తప్పుపట్టింది. ఈ అంశంలో తమకు అన్యాయం జరిగిందని ఆ జట్టు సీఈవో వెంకీ మైసూర్.. ఐపీఎల్ సీఓఓ హేమంగ్ అమిన్‌ను ఈ-మెయిల్ ద్వారా ప్రశ్నించాడు. ప్లేఆఫ్స్ నేపథ్యంలో వర్షం కారణంగా కీలకమైన మ్యాచ్‌లు రద్దు కాకూడదన్న ఉద్దేశంతో ఈసారి లీగ్‌లో మిగతా మ్యాచ్‌లకు అదనంగా గంట సమయాన్ని కేటాయించారు. అయితే, ఈ కొత్త నిబంధనను ఐపీఎల్ పునరుద్ధరణ జరిగిన మూడ్రోజుల తర్వాత అంటే.. ఈనెల 20 నుంచి జరిగే మ్యాచ్‌ల నుంచి వర్తిస్తుందని ప్రకటించారు. దీనిపైనే వెంకీ మైసూర్ మండిపడ్డాడు. 'ఐపీఎల్ పునరుద్ధరణతోనే అదనపు గంట సమయం ప్రస్తావన ఎందుకు తీసుకురాలేదు? లీగ్ మళ్లీ మొదలయ్యాక తొలి మ్యాచ్‌లో భాగంగా ఈనెల 17న బెంగళూరులో ఆర్సీబీతో నైట్‌రైడర్స్ పోరు వర్షంతో రద్దయింది. దీంతో మా జట్టు ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. మ్యాచ్‌కు రెండ్రోజుల ముందే బెంగళూరులో భారీ వర్షం పడింది. మా మ్యాచ్‌కు కూడా వర్షం ముప్పు ఉందని వాతావరణ శాఖ ముందే హెచ్చరించినా.. బీసీసీఐ, ఐపీఎల్ సీఓఓ అప్పుడు మౌనంగా ఉన్నారు. మ్యాచ్‌లకు అదనంగా గంట సమయం ఉంటుందని ఆరోజే ప్రకటించి ఉంటే.. మా మ్యాచ్ కనీసం ఐదు ఓవర్లపాటైనా జరిగి ఉండేది. అప్పుడు మా జట్టు ప్లేఆఫ్స్ అవకాశాలకు చాన్స్ ఉండేదేమో! ఇప్పుడేమో ఈనెల 20 నుంచి మ్యాచ్‌లకు ఎక్స్‌ట్రా టైమ్ వర్తిస్తుందని చెబుతున్నారు. ఈ విషయంలో మాకు అన్యాయం జరిగినట్టే కదా!' అని ఈ-మెయిల్‌లో వెంకీ మండిపడ్డాడు. కోల్‌కతానే కాదు మరికొన్ని జట్లు కూడా.. సీజన్ మధ్యలో నిబంధనల మార్పును తప్పుపడుతున్నాయి.

## అబ్బాయిలు ముందుకు.. అమ్మాయిలు ఇంటికి



### ప్రణయ్, శ్రీకాంత్ ముందంజ.. తొలి రౌండ్‌లోనే సింధు, బన్సోద్, ఉన్నతి ఔట్

కౌలాలంపూర్ : మలేషియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీలో తొలి రోజు భారత్‌కు మిశ్రమ ఫలితాలు దక్కాయి. పురుషుల సింగిల్స్‌లో కిదాంబి శ్రీకాంత్, హెచ్ఎస్ ప్రణయ్, కరుణాకరన్, ఆయుష్ శెట్టి రెండో రౌండ్‌కు ముందుంజ వేయగా.. మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు, మాళవిక బన్సోద్, ఉన్నతి హుడా, ఆకర్షి కశ్యప్ తొలి రౌండ్‌లోనే ఇంటిబాట పట్టారు. ప్రణయ్ 19-21, 21-17, 21-16తో నిషిమొటో(జపాన్)పై పోరాడి గెలిచాడు.కరుణాకరన్ 21-13, 21-14తో చౌ టైన్ చెన్ (చైనీస్ తైపీ)ను చిత్తు చేశాడు. ఆయుష్ 20-22, 21-10, 21-8తో బ్రియాన్ యంగ్ (కెనడా)ను ఓడించాడు. శ్రీకాంత్ 23-21, 21-13, 21-11తో ఆరో సీడ్ లు గువాంగ్ జు (చైనా)కు షాకిచ్చాడు. కానీ ప్రియాన్షు రజావత్ 21-15, 21-17తో జేసన్ (సింగపూర్) చేతిలో ఓడాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో జోడీ 21-18, 15-21, 21-14తో మౌలానా-జమిల్ (ఇండోనేషియా)ను ఓడిం చి రెండో రౌండ్‌కు అర్హత సాధించింది.



## మే 24న ముహూర్తం
### టీమ్ఇండియా టెస్ట్ కెప్టెన్ ప్రకటనకు తేదీ ఖరారు!

ముంబై : టెస్టులలో భారత క్రికెట్ జట్టును నడిపించే కొత్త నాయకుడెవరో ఈనెల 24న తేలనుంది. రోహిత్‌శర్మ రిటైర్మెంట్ నేపథ్యంలో టెస్టులకు కొత్త సారథిని రాబోయే శనివారం ప్రకటించేందుకు బీసీసీఐ ముహూర్తం ఖరారు చేసింది. కెప్టెన్‌తో పాటు ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌కు భారత జట్టునూ అదే రోజు ప్రకటించనున్నట్టు సమాచారం. టీమ్ఇండియా హెడ్‌కోచ్ గౌతం గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ముంబైలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించనున్నట్టు బోర్డు వర్గాలు తెలిపాయి.



## కనక్‌కు స్వర్ణం

న్యూఢిల్లీ: భారత యువ షూటర్ కనక్ ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచ కప్‌లో స్వర్ణ పతకంతో సత్తా చాటింది. జర్మనీలోని సుల్ నగరంలో బుధవారం జరిగిన ఈ మెగా ఈవెంట్‌లోని మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్స్‌లో 17 ఏళ్ల కనక్ 239 పాయిం ట్లు స్కోరు చేసి విజేతగా నిలిచింది. మాల్దోవాకు చెందిన అన్నా డుల్క్‌కు రజతం, తైపీ షూటర్ యెన్ చెంగ్‌కు కాంస్యం దక్కాయి.

**నగాల్ పరాజయం**

పారిస్: భారత టెన్నిస్ స్టార్ సుమిత్ నగాల్ ఫ్రెంచ్ ఓపెన్ సింగిల్స్ మెయిన్ డ్రాకు అర్హత సాధించడంలో విఫలమయ్యాడు. బుధవారం జరిగిన క్వాలిఫయింగ్ రెండో రౌండ్‌లో సుమిత్ 2-6, 4-6తో జూరిజ్ రోడియోనోవ్ (ఆస్ట్రియా) చేతిలో చిత్తయ్యాడు. అంతకుముందు జరిగిన తొలి రౌండ్‌లో మిచెల్ క్రూగెర్ (అమెరికా)పై సుమిత్ గెలిచాడు.



## ఈ స్పోర్ట్స్ వరల్డ్ కప్‌నకు అర్జున్


న్యూఢిల్లీ: తెలుగు గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఇరిగేసి ఈ-స్పోర్ట్స్ వరల్డ్ కప్ చెస్ టోర్నీకి అర్హత సాధించాడు. 12 మంది క్రీడాకారులు పోటీపడే ఈ వరల్డ్ కప్ జులై 7 నుంచి ఆగస్టు 24 వరకు సౌదీ అరేబియాలో జరగనుంది. ఆన్‌లైన్ ఈవెంట్ అయిన చాంపియన్స్ చెస్ టూర్(సీసీటీ)లో టాప్-12లో నిలవడంతో అర్జున్ ఈ-స్పోర్ట్స్ వరల్డ్‌క్‌పనకు బెర్త్ దక్కించుకున్నాడు. దీంతో ఈ మెగా టోర్నీకి ఎంపికైన తొలి భారత ఆటగాడిగా అర్జున్ రికార్డుకెక్కాడు. సీసీటీలో భాగంగా ఈ ఏడాది ఆరంభంలో చెసబుల్ మాస్టర్స్ నిర్వహించగా.. ప్రస్తుతం క్లాసిక్ ఈవెంట్ జరుగుతోంది. ఇప్పటికే చెసబుల్ మాస్టర్స్‌లో సెమీస్ చేరిన అర్జున్.. తాజాగా చెస్ డాట్ కామ్ క్లాసిక్‌లో ప్లేఆఫ్స్‌కు చేరి వరల్డ్‌క్‌ప అర్హతకు కావాల్సిన పాయింట్లను దక్కించుకొన్నాడు. ఈ టోర్నీకి ఇప్పటికే కార్ల్‌సన్, నెపోమ్నియాచి, నకమురలాంటి స్టార్లు ఎంపికయ్యారు.



## హరిహర వీరమల్లు నుంచి మరో పాట

### అసుర హననం అంటూ..పవర్‌ఫుల్ సాంగ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన లాంగ్ అవైటెడ్ చిత్రం 'హరిహర వీరమల్లు'. నిజ జీవిత యోధుడు వీరమల్లు జీవిత కథ ఆధారంగా దర్శకుడు క్రిష్ జాగర్లమూడి, సహా జ్యోతి కృష్ణ తెరకెక్కించిన ఈ చిత్రం కోసం, రెండు తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులు.. ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు విడుదలకు సిద్ధం అవుతుండగా మేకర్స్ సాలిడ్ ప్రమోషన్స్ ఆల్రెడీ స్టార్ట్ చేశారు. ఇప్పటికే రెండు పాటలు విశేషంగా ఆకట్టుకోగా తాజాగా మూడో పాట విడుదల చేశారు.అసుర హననం అంటూ సాగిన ఈ సాంగ్ అనుకున్నట్టుగానే మంచి పవర్ ఫుల్ గా ఉందని చెప్పాలి. కీరవాణి ఇచ్చిన ట్యూన్ సహా రాంబాబు గోసల సాహిత్యం స్టన్నింగ్‌గా ఉన్నాయని చెప్పవచ్చు. మొత్తం ప్లే బ్యాక్ సింగర్స్ తోనే పాడించిన, ఈ పాట వింటుంటే ఒళ్ళు నిక్కబొడుచుకుంటుంది. అంతే కాదు ఈ లిరికల్ వీడియోలో విజువల్స్ కూడా బాగున్నాయి. పవన్ పై పలు పోరాట సన్నివేశాల దృశ్యాలు ఒక్కోక్కటి గూస్ బంప్స్ తెప్పిస్తున్నాయి. మొత్తానికి రెండు సింపుల్ సాంగ్స్ తర్వాత మంచి పవర్ సాంగ్‌ని మేకర్స్ ఇపుడు విడుదల చేసారు. ఇక ఈ చిత్రం ఈ జూన్ 13న పాన్ ఇండియా భాషల్లో సినిమా విడుదల కాబోతుంది.



## జూన్ 5న కమలహాసన్ థగ్‌లైఫ్ విడుదల

### ఆగస్ట్‌లో ఓటిటిలోకి అంటూ అప్పుడే ప్రచారం

కమల్ హాసన్ నటించిన తాజా చిత్రం 'థగ్ లైఫ్'. లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం కాంపౌండ్ నుంచి వస్తోన్న ఈ మూవీలో కోలీవుడ్ స్టార్ హీరో శింబు కీలక పాత్రలో నటిస్తుండగా.. ఐశ్వర్యలక్ష్మి, త్రిష, గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, జయం రవి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కమల్ హీరో మాత్రమే కాదు నిర్మాత కూడా. ప్రొడక్షన్ హౌస్ రాజ్ కమల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్స్, దర్శకుడు మణిరత్నానికి చెందిన మద్రాస్ టాకీస్, ఉదయనిధి స్టాలిన్‌కు రెడ్ఫ్ జెయింట్ ఫిలింస్ మీద సినిమా రూపొందింది. ఇక.. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన రాగా. ఈ చిత్రం జూన్ 5న పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ డేట్ గురించి కమల్ హాసన్ క్లారిటీ ఇచ్చారు. రీసెంట్ గా ఓ మీడియాతో ముచ్చటించగా.. ఓటీటీలోకి ఎప్పుడు వస్తుంది? అంటే.. 'ఆగస్టు వరకు వెయిట్ చేయాలి. థియేటర్లలో విడుదలైన ఎనిమిది వారాల తర్వాత మాత్రమే మా సినిమా ఓటీటీ లోకి వస్తుంది' అని కమల్ హాసన్ స్పష్టం చేశారు. కాగా ఈ 'థగ్ లైఫ్' ఓటీటీ హక్కులను ఇంటర్నేషనల్ ఎ÷-లాట్‌ఫార్మ్ నెట్‌ప్లిక్స్ సొంతం చేసుకోగా. తమిళం తో పాటు తెలుగు, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ చేయనున్నారట.




## అనుష్క ఘాటీకి వరుస అవాంతరాలు

### విడుదల ప్లాన్ జూలైకి వాయిదా

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఘాటీ'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన ఈ మూవీలో తమిళ హీరో విక్రమ్ ప్రభు కీలక పాత్ర పోషిస్తుండగా. ఈ చిత్రాన్ని యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంట్టంల్గ÷న్మెంట్స్ సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నాయి. ఇక ఇప్పటి వరకు అనుష్కను జేజమ్మ, దేవసేన వంటి పవర్ ఫుల్ రోల్స్ చూసినప్పటికి.. మొట్టమెదటి సారిగా ఆమెను వయలెంట్ రోల్‌లో చూపించే క్రెడిట్ క్రిష్ జాగర్లమూడికి దక్కింది. దీంతో అనుష్కని తెరపై ఎప్పడు చూస్తామా.. అని అభిమానులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. అయితే తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్ పై..వార్తలు వినపడుతున్నాయి. మొదట ఏప్రిల్ 18న ఈ మూవీ రిలీజ్ చేయాలని దర్శక నిర్మాతలు ప్లాన్ చేసినప్పటికి, కొన్ని అనివార్య కారణాల వల్ల సినిమా విడుదల వాయిదా పడింది. ఇప్పడు ఈ సినిమాను జూలై రెండో వారంలో తీసుకు రావాలని ప్లాన్ చేస్తున్నారట. కానీ జూన్‌లో రిలీజ్ డేట్స్ ఖాళీ లేవు. మొదటి వారం కమల్ హాసన్ 'థగ్ లైఫ్', రెండో వారం పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు', మూడో వారం ధనుష్ 'కుబేర', నాలుగో వారం విష్ణు మంచు 'కన్నప్ప' వంటి వరుస పాన్ ఇండియా సినిమాలు లైన్ లో ఉన్నాయి. జూలై మొదటి వారంలో విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' రిలీజ్ కు రెడీ అయింది. అంటే జూలై రెండవ వరం స్లాట్ ఖాళీగా ఉ ందన్నమాట. అందుకే అప్పడు విడుదల చేయాలని ప్లాన్ చేశారట. మరి జూలై రెండో వారంలో అయిన 'ఘాటీ' కి సోలో రిలీజ్ దక్కే అవకాశం ఉందంటారా..?

## కవర్ పేజ్‌పై శ్రీలీల కవ్వింపులు

తెలుగు సినిమా ఇండస్ట్రీలో 'పెళ్లి సందడి' సినిమాతో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ శ్రీలీల. తెలుగు మూలాలు ఉన్న తెలుగు అమ్మాయి కావడంతో శ్రీలీలకు టాలీవుడ్‌లో పెద్ద సినిమాల్లో నటించే అవకాశాలు రాకపోవచ్చు అని అంతా అనుకున్నారు. కానీ శ్రీలీల తెలుగు అమ్మాయి అయినప్పటికీ పుట్టి పెరిగింది ఎక్కువ శాతం బయట రాష్ట్రాల్లో కనుక లక్కీగా ఆమెకు తెలుగు అమ్మాయి అనే ముద్ర పడలేదు. దాంతో టాలీవుడ్‌లో టాప్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కుతున్నాయి. గత ఏడాది ఏకంగా సూపర్ స్టార్ మహేష్ బాబుతో కలిసి గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా నిరాశ పరచినా శ్రీలీలకు క్రేజ్ పెరిగింది. ధమాకా విజయంతో శ్రీలీల చాలా సినిమా ఆఫర్లు సొంతం చేసుకుంది. టాలీవుడ్‌లో ఒకానొక సమయంలో ఏకంగా అర డజను సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. ఇప్పటికి ఇప్పుడు కూడా శ్రీలీల చేతిలో ఏకంగా మూడు నాలుగు సినిమాలు ఉన్నాయి. ఇటీవల కోలీవుడ్ నుంచి కూడా ఆఫర్‌ను సొంతం చేసుకుంది. సినిమాలతో చాలా బిజీగా ఉండే శ్రీలీల మోడలింగ్ పై ఆసక్తితో ఫోటో షూట్స్‌తో సోషల్ మీడియాలో తన ఫాలోవర్స్‌కి ఫుల్ కిక్ ఇస్తూ ఉంటుంది. తాజాగా ప్రముఖ మ్యాగజైన్ ఎల్లి కవర్ పేజ్ పై ఎక్కింది. ఎల్లి మే 2025 ఎడిషన్ కవర్ పేజీ పై శ్రీలీల చాలా అందంగా కనిపిస్తుంది. కవర్ కి అందం తెచ్చిందని, ఎంతో మంది హీరోయిన్స్ కవర్ ఫోజ్‌లు ఇచ్చినా శ్రీలీల ఫోటోలు చాలా స్పెషల్ అన్నట్లుగా టాక్ వినిపిస్తుంది.



## అవకాశాలు రాకుండా తొక్కేశారు

### దర్శకుడు త్రివిక్రమ్‌పై పూనమ్ విమర్శలు

ఒకప్పటి పాపులర్ నటి పూనమ్ కౌర్ ఇటీవల వివాదాలతో వార్తలలో నిలుస్తుండడం మనం చూస్తూ ఉన్నాం. ముఖ్యంగా పవన్ కళ్యాణ్, త్రివిక్రమ్‌లని టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో ఆసక్తికర కామెంట్స్ చేస్తూ ఉంటుంది. గతంలో త్రివిక్రమ్‌పై పూనమ్ కౌర్ సంచలన కామెంట్స్ చేయగా, ఇప్పుడు దానిపై మరోసారి స్పందించి వార్తలలో నిలిచింది .నేను గతంలో చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. మెయిల్ ద్వారా కంప్లైంట్ చేశాను. ఝాన్సీ గారితో మాట్లాడాను, కాని తర్వాత ఆమెని కలవలేకపోయిను. ఆమె బిజీగా ఉన్నారని, డిస్టర్బ్ చేయొద్దని చెప్పారు. అందుకే కలవలేకపోయాను. నేను త్రివిక్రమ్ శ్రీనివాస్ మీద కంప్లైంట్ చేశాను. రాజకీయ అండదండలతో ఎవరైతే తప్పించుకుంటున్నారో అతడి మీద ఫిర్యాదు చేశాను.. మెయిల్ చేసినట్టుగానే ఉమెన్ టీంతో నేను మాట్లాడతాను.. థాంక్యూ అని పూనమ్ పోస్ట్ వేసింది. తన వద్ద ఆధారాలు ఉ న్నాయంటూ ఝాన్సీతో చాట్ చేసిన స్క్రీన్ షాట్లను కూడా ఆమె బయటపెట్టారు. ఈ క్రమంలో మరోసారి వీరి వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబుని పూనమ్ కలవగా, అందుకు సంబంధించిన ఫొటో నెట్టింట వైరల్ అయింది. ఆ ఫొటో చూసి త్రివిక్రమ్‌తో సమస్య సమసిపోయిందని , అందుకే కూటమి ప్రభుత్వంలో పవన్ ఉన్నా కూడా చంద్రబాబుని కలిసింది అని అంతా అనుకున్నారు. కాని ఇప్పడు ఆమె పోస్ట్‌లు చర్చనీయాంశంగా మారాయి. మలయాళ ఇండస్ట్రీ, మీటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్న టైంలోనే పూనమ్ కౌర్ మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌పై సంచలన ఆరోపణలు చేశారు. సినిమా అవకాశాల పేరుతో తనను ఛీట్ చేశారని.. ఇండస్ట్రీలో ఎదగకుండా తొక్కేశారని పూనమ్ పెద్ద ఎత్తునే విమర్శలు చేసింది. మాలో కూడా ఈ విషయంపై ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు. అయితే దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రాజకీయంగా తనని ఇబ్బందికి గురి చేశారని, అందుకే అప్పట్లో వదిలేశానని చెప్పింది.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463